దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States


పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటనకర్తలకు, పాత్రికేయమిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, నాయకులకు, సిబ్బంది
దసరా శుభాకాంక్షలు...
-వీర్ల శ్రీరామ్ యాదవ్, ఎడిటర్

సంపుటి : 23 | సంచిక : 200 | ది. 12-10-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## ఇళ్లు లేని పేదలందరికీ ఐదేళ్లలో శాశ్వత గృహాలు

● రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి





**అమరావతి,అక్టోబరు 11 (వార్తాప్రభ)** : రాష్ట్రంలో ఏ పేదవాడు కూడా నాకు ఇల్లు లేదు అనే మాట అనకుండా వచ్చే ఐదేళ్లలో నిరుపేదలు అందరికీ శాశ్వత గృహ వసతి కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారని, ఆ లక్ష్య సాధన దిశగా గృహనిర్మాణ శాఖ ముందుకు అడుగులు వేస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాలా శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ మొదటి అంతస్తులో ఆధునీకరించబడిన తన చాంబరులో శాస్త్రోత్తంగా శుక్రవారం ఆయన ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మంత్రిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు మరియు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదములు తెలిపారు. ప్రజలకు మేలు చేయడానికి, పాదర్శకంగా పాలన అందజేయడానికి తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, ఆ దిశలోనే రాష్ట్రంలోని నిరుపేదలు అందరికీ ఎంతో పారదర్శకంగా నాణ్యమైన ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఎస్సీలకు, బీసీలకు మేమే చాంఫియన్లు అని చెప్పుకునే గత పాలకుల హయాంలో గృహ నిర్మాణ శాఖలో ఎన్నో అవకతవకలు జరిగాయని, నిరుపేదల గృహ నిర్మాణాలకై కేంద్రం ఇచ్చిన దాదాపు రూ.4,500 కోట్ల నిధులను ప్రక్కదోవ పట్టించి నిరుపేదలకు అన్యాయం చేయడం జరిగిందన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్కొక్క యూనిట్ కు రూ.2.50 లక్షల ఋణ సహాయాన్ని అందజేస్తే, దాన్ని రూ.1.80 లక్షలకు తగ్గించడమే కాకుండా ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణానికై రూ.50 వేల నుండి లక్ష రూపాయల వరకు అదనంగా అందజేసే ఆర్థిక సహాయాన్ని కూడా పూర్తిగా రద్దు చేసిన ఘనత గత ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రాభివృద్దిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలోనే కాకుండా, ఇంకా వారికి ఏ విధంగా మేలు చేకూర్చగలమో అనే కోణంలో ఆలోచించి ప్రతిపాదనలు రూపొందించాలని ఈ మధ్య జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లుగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో తప్పిదాలు జరిగాయని, రాష్ట్రాన్ని రూ.10.50 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి దింపడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎటు వంటి ఆదాయ వనరులు, అభివృద్ధి లేకుండా చేయడం జరిగిందని, గతంలో జరిగిన ఇటు వంటి తప్పిదాలు అన్నింటనీ చక్కదిద్ది రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వ వంద రోజుల పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతగానో కృషిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, అభివృద్ధిని అందిపుచ్చుకునేలా యువతీ యువకులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో స్కిల్ సెన్సెస్ ద్వారా ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేయడం జరుగుచున్నదన్నారు. ప్రజలు కేవలం సంక్షేమ పథకాలపైనే ఆధారపడకుండా వారికి బంగారు భవిష్యత్తును ఏర్పాటుచేసే దిశగా కృషి జరుగుచున్నదని, 2029 నాటికి రాష్ట్ర జిడిపి, ప్రతి పౌరుడి తలసరి ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అన్నింటినీ దశల వారీగా అమలు చేయడం జరుగుచున్నదని, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4 వేలకు పెంచి, మూడు నెలల బకాయిలను కలిపి రూ.7 వేలు చెల్లించండ జరిగిందన్నారు. రాష్ట్రానికి మంచి నాయకత్వం ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు కూడా మంచి ఫలితాలు చూపగలరు అనే విధంగా ఒకే రోజున 65 లక్షల మందికి పెన్షన్ ను ప్రభుత్వోద్యోగులు పంపిణీ చేశారన్నారు. గత ప్రభుత్వ బకాయిలతో మాకు సంబందం లేదు అని భావించ కుండా గత ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1600 కోట్ల ధాన్య కొనుగోలు

- 7లో

## వరద బాధితుల కోసం భారీగా విరాళాలు

● లోకేష్ ను కలిసి చెక్కులు అందజేసిన ప్రముఖులు





**అమరావతి,అక్టోబరు 11 (వార్తాప్రభ)** : వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు పెద్దఎత్తున స్పందిస్తున్నారు. పలువురు ప్రముఖులు శుక్రవారం మంత్రి లోకేష్ ను కలిసి చెక్కులు అందజేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.విజయకుమార్ రూ.1,27,34,809, చిలకలూరపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రూ. 20,36,116, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రూ.8,81,748, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రూ.4,65,726, వాసి రెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ తరపున వాసిరెడ్డి విద్యాసాగర్ రూ.10,00,000, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజెస్ మ్యానేజ్మెంట్ అసోసియేషన్ తరపున 31,50,000, కేకేఆర్ అండ్ కేఎస్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరపున రూ.10,00,000, చెరుకూరి నారాయణ రావు రూ.10,116, కంచెర్లపల్లి సతీష్ రూ.1,00,000, నందిపాటి జోగారావు రూ.1,92,000 లు సిఎంఆర్ఎఫ్ చెక్కులను లోకేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు అందజేశారు.

## త్వరలో అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతుంది : ఎసిఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్

● మంగళగిరి క్రికెట్ స్టేడియంలో స్పోర్ట్స్ సెంటర్ ● రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో క్రికెట్ అకాడమి ఏర్పాటు

● ఎపిని క్రీడాంధ్రప్రదేశ్ చేయటమే ప్రభుత్వ లక్ష్యం ● బ్యాడ్మింటన్ టోర్నమెంట్ -2024 ఫైనల్ విజేతలకు బహుమతి ప్రధానం




**విజయవాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ)** : గత ప్రభత్వం క్రీడాకారుల భవిష్యత్తు గురించి ఏ మాత్రం ఆలోచించలేదు. రాష్ట్రంలోని స్టేడియాలను నిరుపయోగంగా మార్చేసింది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 175 నియోజకవర్గాల్లో శాప్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో వున్న నైపుణ్యం గల క్రీడాకారులను వెలికి తీసేందుకు క్రికెట్, బ్యాడ్మింటాన్, వాలీబాల్, కబాడీ లాంటి అన్ని క్రిడలకి సంబంధించి టోర్నమెంట్స్ నిర్వహించబోతున్నామని విజయవాడ ఎసిఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ టోర్నమెంట్స్ డిసెంబర్ 1వ తేదీ నుంచి జనవరి 15 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. విజయవాడలో చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం లో యోనెక్స్ సన్ రైజ్ నాగబాబు మెమోరియల్ నిర్వహించిన ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ -2024 విజేతలకు బహుమతి ప్రధానం చేసేందుకు ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా శాప్ చైర్మన్ రవినాయుడు తో కలిసి పాల్గొన్నారు. అండర్ -17 బాయ్స్ డబుల్ ఫైనల్స్ ఆడే క్రీడాకారులకి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం మ్యాచ్ ఆసక్తి తిలకించారు. ఈ మ్యాచ్ లో గెలిచిన

- 7లో

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానము
వేమవరం, గుడ్లవల్లేరు మండలం, కృష్ణాజిల్లా.
శ్రీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు
ది. 03-10-2024 గురువారం నుండి ది. 12-10-2024 శనివారం వరకు
దసరా శుభాకాంక్షలు
స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పాఢ్యమి ది. 03-10-2024 గురువారం మొదలు ఆశ్వీయుజ శుద్ధ ఏకాదశి ది. 13-10-2024 ఆదివారం వరకు వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో
శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవములు
అత్యంత వైభవంగా జరుపబడును. ప్రతిరోజు శ్రీ అమ్మవారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు జరుపబడును. కావున భక్తులెల్లరూ విచ్చేసి శ్రీ అమ్మవారిని, దర్శించి, తీర్థప్రసాదములు స్వీకరించ ప్రార్థన.
శ్రీ కొండలమ్మ అమ్మవారు
శ్రీ కొండలమ్మ అమ్మవారి సేవలో
ఆకుల కొండలరావు
కార్యనిర్వహణాధికారి

Since : 2012
శ్రీ శ్రీనివాస కాంపిటేటివ్ అకాడమీ
CHIRALA
ఎంతోమంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన విద్యాసంస్థ
అన్న క్యాంటిన్ ప్రక్కన, చీరాల. సెల్ : 98855 98942.
Director
మా కల మీరు ఉద్యోగం సాధించటమే
Excellent Coaching for
CAT, MAT, I-CET, CRT
SSC, Banks, IBPS, LIC
Gr - I, II, III & IV
S.I, Police Constables, RRB
Mind Calculation
Spoken English
ARMY, NAVY, AIR FORCE
Salient Features
Well Experienced & Dedicated faculty.
Exhaustive Study Material.
Personal Care on Every Student.
Daily, Weekly Tests & Grand Tests.
పెన్ను పేపరు లేకుండా వేగంగా లెక్కలు చేయించటం మా ప్రత్యేకత..
అడ్మిషన్లు జరుగుచున్నవి
ఆర్థమేటిక్ / రీజనింగ్ ప్రత్యేక బ్యాచ్ కలదు.

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్
కేంద్ర కార్యాలయము : మచిలీపట్నం, ఫోన్ : 98660 57711
ప్రాంతీయ కార్యాలయము : విజయవాడ, ఫోన్ : 98660 57171
బ్యాంకు అందిస్తున్న సేవలు
అన్ని బ్యాంకుల కంటే సేవింగ్స్ మరియు టర్మ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇస్తున్న బ్యాంకు
బ్యాంకు డిపాజిట్లపై రూ.5 లక్షల వరకు ఇన్సూరెన్స్ భద్రత
అన్ని బ్రాంచీలలో ATMల సౌకర్యం
ATM లేని గ్రామాలకు మొబైల్ ATM వ్యాన్ సౌకర్యం
ఖాతాదారులకు ATM & RUPAY డెబిట్ కార్డుల సౌకర్యం.
మొబైల్ బ్యాంకింగ్ యాప్ ద్వారా RTGS/NEFT / IMPS సేవల సదుపాయం.
అన్ని బ్రాంచీలలో ఖాతాదారులకు సేఫ్ డిపాజిట్ లాకర్ల సదుపాయం.
Mobile Banking Application
Step 1 : Open Play Store (Or) QR COde Scanner
Step 2 : Search "Krishna DCCB A.P."
Step 3 :
Scan QR Code & Download Mobile APP
ది.25-7-2024 నుండి డిపాజిట్లపై చెల్లించు వడ్డీరేట్లు (సం॥నకు)
సేవింగ్స్ డిపాజిట్లపై - 4.00%
ఫిక్సడ్ డిపాజిట్లపై
15 రోజుల నుండి 90 రోజుల వరకు 6.25%
91 రోజుల నుండి 180 రోజుల వరకు 6.75%
181 రోజుల నుండి 364 రోజుల వరకు 7.25%
1 సంవత్సరము నుండి 3 సంవత్సరముల వరకు 7.75%
3 సంవత్సరముల ఒక్కరోజు మరియు ఆపైన 8.00%
సీనియర్ సిటిజన్స్‌కు 0.75% పి.ఏ.సి.యస్.లకు 0.75% అదనంగా ఇవ్వబడును
ఇతర వివరములకు మీ సమీప కృష్ణా డిసిసిబి బ్రాంచ్ మేనేజరును సంప్రదించగలరు

**వార్తాప్రభ - పంచాంగం**

**12-10-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం,
వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం.
ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : నవమి ప. 10.59 వరకు
నక్షత్రం : శ్రవణం 04.27 వరకు
వర్జ్యం : 1.31 నుండి 02.59 వరకు
దుర్ముహూర్తం : 05.59 నుండి 07.32 వరకు
రాహుకాలం : 01.31 నుండి 3.00 వరకు
మంచి సమయం : ఏమి లేదు
సూర్యోదయం : 5.55 కి
సూర్యాస్తమయం : 5.45 కి

# మంత్రి పార్థసారథిని సత్కరించిన ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్

**అమరావతి, అక్టోబరు 11 (వార్తాప్రభ) :** రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం తన ఛాంబర్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(రి. నెం.312/2024) రాష్ట్ర ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులకు, స్మాల్ పత్రికలకు సహకార అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ తో పాటు ఇంకా ఎంప్యానల్ మెంట్ కాని స్మాల్ దినపత్రికలు,పిరియాడికల్స్ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలే కాకుండా విలేకర్లకు ఇంకా ఏ విధంగా మేలు చేయాలానే విషయాలపై



ప్రతిపాదనలు పంపాలని ఇటీవల సమాచార, పౌర సంబంధాల శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.

**ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ ను కలసిన అసోసియేషన్ ప్రతినిధులు:** అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు సమాచార,పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్లాను సెక్రటేరియట్ లో కలిసి ఎంప్యానల్డ్ స్మాల్ దిన పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్ మెంట్ లేని స్మాల్ దిన పత్రికలకు ఎంప్యానల్ మెంట్ సదుపాయం కల్పించాలని, తెలంగాణలో మాదిరిగా వార,పక్ష,మాస పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకరించాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.మంత్రి పార్థసారధిని,డైరెక్టర్ హిమాంస శుక్లా ను కలిసిన అసోసియేషన్ ప్రతినిధి బృందంలో ఉపాధ్యక్షులు వల్లూరు ప్రసాద్ కుమార్,నందిగం కోటేశ్వరరావు,కార్యదర్శి టి.మారుతి చౌదరి తదితరులు ఉన్నారు.

### యర్రాకుల శ్రీనివాసరావు యాదవ్

## కిపాన్ ఇండియా ఐకానిక్ అవార్డు



**చీరాల,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కెన్నడి నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో పాన్ ఇండియా ఐకానిక్ అవార్డ్స్ ను భారతదేశంలోని మొత్తం 1200 మందికి అందజేయడం జరిగింది. ఈ అవార్డును టీచర్స్ డే ను పురస్కరించుకొని భారతదేశంలో ఉన్న వివిధ ప్రవేట్ స్కూల్స్ మరియు కాలేజిలలో ఉత్తమ విద్యను బోధించిన కొంతమందినీ సెలెక్ట్ చేసి ఈ అవార్డును ( ఉత్తమ ఉపాధ్యాయుడు) ప్రధానం చేశారు.అందులోని భాగంగా బాపట్ల జిల్లా చీరాల మండలం బోయినవారిపాలెం గ్రామం కి చెందిన శ్రీ శ్రీనివాస కాంపిటీటివ్ అకాడమీ, చీరాల కు చెందిన డైరెక్టర్ యర్రాకుల శ్రీనివాసరావు యాదవ్ కి ఈ అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు , సైకాలజిస్ట్ ప్రత్యక్ష సుబ్బారావు , అనిల్ కుమార్ రామనాథం తదితరులు పాల్గొన్నారు శ్రీనివాసరావు యాదవ్ పలువురు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు అధ్యాపకులు తదితరులు అభినందించారు.

## ఏవి నగరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

- **అమ్మవారిని దర్శించిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల, సతీమణి విజయలక్ష్మి , తుని ఎమ్మెల్యే దివ్య**







**అన్నవరం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఏవి నగరం లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంలో కనిపిస్తుంది. ఆలయ ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో పులకరించింది. కాకినాడ జిల్లా, తొండంగి మండలం, ఏవి నగరం గ్రామంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం అంతా దేదీప్య మానంగా విద్యుత్ కాంతులతో జిగేలు మంటుంది. అలాగే అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక అలంకరణ చేస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నులు పండుగ జగన్మాతకు పూజా కార్యక్రమాలు గురువారం కొనసాగాయి. ఈరోజు రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, సతీమణి విజయలక్ష్మి, తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాతకు విశేష పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దుర్గమ్మ పూజా కార్యక్రమాలు సందర్భంగా భారీ స్థాయిలో విచ్చేసిన భక్తులందరూ కు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యనమల ఫౌండేషన్ చైర్మన్ యనమల నాగేశ్వరరావు , కొయ్య కేశవ, తలపంటి అప్పారావు, పిర్ల శివ పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు . శుక్రవారం స్థానిక రజక బజార్ లో అనింధ్య ఉత్సవ కమిటీ సహకారంతో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన యువతకు పండ్లు, జ్యూస్, సర్టిఫికెట్లును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం శిబిరాలను ఏర్పాటు చేయడం వలన బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు ఉండేందుకు అవకాశం ఉంటుందనిఅన్నారు.రక్తదానం చేయడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు కూడ రావాని చెప్పారు.రక్త దానం చేసేందుకు స్వచ్ఛందగా రావడం సంతోషకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. గర్భిణులకు, బాలింతలకు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్త చాలా అవసరం ఉంటుందని చెప్పారు. అలాంటి వారికి అప్పన్న హస్తం ఇచ్చేందుకు దోహదపడుతాయాని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు..




గిద్దలూరు ప్రజవైద్య శాల కు సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందిన సందర్భంగా డాక్టర్ అదం ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గిద్దలూరు మండల టీడీపీ నాయకులు, ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్, జయరామిరెడ్డి,మునిస్వామి రెడ్డి, తదితరులు

**-గిద్దలూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :**

## దుర్గతులను పారదోలు దుర్గమ్మ

- **దేవీశరన్నవరాత్రులు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** దుష్టుడైన మహిషాసరుడిని అంత మొందించిన భీకర శక్తి స్వరూపిణి మహిషాసుర మర్థిని రూపంలో అమ్మవారు శుక్రవారం దర్శనమిచ్చారు.ఎనిమిది భుజములు,అష్ట ఆయుధాలతో సింహవాహినిగా.. రౌద్ర రూపంలో వున్న అమ్మవారిని దర్శించుకుంటే.. శత్రు భయం వుండదని భక్తుల విశ్వాసం. పట్టణ శివారు అనాసాగరంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అమ్మవారిని దర్శించుకున్నారు. వేదపండితులు ఎంఎల్ఏ కు ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేతలతో కలిసి అన్నదానం చేపట్టారు.

## నియోజక వర్గ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పని చేయాలి

- **గన్నవరం నియోజక వర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్**



**గన్నవరం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజక వర్గ అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని వచ్చేలా పని చేయాలని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో పని చేసే అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. డ్రైనేజీ, రోడ్లు , త్రాగు నీరు , పారిశుధ్యం లాంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు .రాజకీయాల కతీతంగా అర్హులైన వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి పెట్టాలని.....అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై ఆటంకాలు ఎదురైతే తన దృష్టికి తీసుకుని రావాలని అధికార యంత్రాంగానికి సూచించారు. గ్రామాల వారీగా జరగనున్న అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు.అవాంతరాలు లేకుండా వేగవంతంగా అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . అనంతరం ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న పల్లె పండుగ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో మాట్లాడారు . నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు . విజయవాడ రూరల్ మండలంలో రూ.3.10 కోట్లతో 12 సీసీ రోడ్లు , బాపులపాడు మండలంలో రూ.76 లక్షలతో 5 సిసి రోడ్లు , రూ.80 లక్షలతో బీటి రోడ్ల నిర్మాణం , ఉంగుటూరు మండలంలో రూ.1.73 కోట్ల నిధులతో 11 సీసీ రోడ్లు నిర్మాణం , గన్నవరం మండలం లో రూ 1.97 కోట్ల తో 9 సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు .గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం కు ఎదురుగా ఉన్న వెటర్నరీ కళాశాల ప్రహరి , సుందరీకరణ కోసం నిధులు కేటాయించాలని అధికారులకు సూచించారు . గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు . ఈనెల 14వ తేదీ నుండి గ్రామాల్లో జరగనున్న 'పల్లె పండుగ' కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అధికారులు బాపులపాడు ఎంపిడివో జోగేశ్వరరావు , గన్నవరం ఎంపిడివో స్వర్ణ లత , ఉంగుటూరు ఎంపిడివో సత్య కుమార్ , పంచాయితి రాజ్ ఎస్ సి రమణరావు ,గన్నవరం ఏఈ టిసి దాసు ,విజయవాడ రూరల్ ఎఈ రామకృష్ణ ,డిఈ ఆ ర్ డబ్యూఎస్ సుధాకర్ ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నవదుర్గ కాళికాదేవి అవతారం



**విస్సన్నపేట,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పద్మశాలి బజారు నందు శరన్నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా కాళికాదేవి అవతారమైన అమ్మవారిని భక్తులు పూజించారు. మహంకాళి భద్రకాళి కాళీకా అని భక్తులు పిలుచుకునే అమ్మ దుర్గమ్మ తాంత్రిక దేవతగా బ్రహ్మజ్ఞానాన్ని కలిగించే దేవతగా ఆరాధిస్తారు అని పెద్దలు తెలియజేస్తున్నారు. అనంత శక్తి దాయని హిందూ దేవత కాళికా పేరుకు కాలా అనగా నలుపు కాలం మరణం శివుడు మొదలైన అర్థాలు ఉన్నాయని ఈమె దేవతలలోనే మహాశక్తివంతమైన దేవతగా కొలుస్తారని మరికొందరు భాగవతారినిగా కొలవటం జరుగుతోంది. కాళికాదేవి నే శివుని భార్యగా అతని శరీరం మీద నిలబడినట్లుగా చూపడం జరుగుతుందని ఈమె దశ మహా విద్యలలో ముఖ్యమైనది ఈ సాంప్రదాయంలో ఆమె ఆది శక్తి దేవత క్రూరమైన రూపంగా అన్ని శక్తులకు అత్యున్నతమైనదిగా చెప్పుకోవడం జరుగుతుంది. దుర్గా అవతారం నుండి ఉద్భవించినప్పుడు కాళీ తొలి దర్శనం ఆమె శక్తి అంతిమ అభివ్యక్తి అదిమ విశ్వశక్తి అన్ని జీవులకు తల్లిగా ప్రకటించబడుతుందని అమాయకులను రక్షించడానికి దేవత చెడును నాశనం చేస్తుందని కాలక్రమేనా కాళికాదేవిని భక్తి ఉద్యమాలు తాంత్రిక శాఖలు దైవిక తల్లిగా విశ్వానికి తల్లిగా ప్రధాన శక్తి ఆదిశక్తిగా అపర కాళికా మాతగా భక్తులు పూజిస్తారని తెలియజేస్తున్నారు. శాక్తా హిందూ తాంత్రిక విభాగాలు అదనంగా ఆమెను అంతిమ వాస్తవికిత లేదా బ్రాహ్మణంగా పూజిస్తారని ఆమె దైవ రక్షకురాలిగా మోక్షాన్ని లేదా విముక్తిని ప్రసాదించే తల్లిగా కూడా కనిపించడం జరుగుతుందని ముఖ్యంగా తూర్పు భారతదేశంలోని అనేక కాళికా దేవాలయాలు నిర్మించడం జరిగిందని పురాణాల ద్వారా తెలుస్తుంది అని పండితులు చెప్పడం జరుగుతోంది. తాంత్రిక యోగంలో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తుంది. నిర్వాణ తంత్రం ప్రకారం త్రిమూర్తులను కాళీమాత సృష్టించింది నిరుత్తర తంత్రం పిచ్చల తంత్రం ప్రకారం ఆ తల్లి మంత్రాలు మహాశక్తివంతమైనవిగా పేర్కొంటారు కాళీ మాత విద్యలను మహాదేవి అవతారంగా చెప్పుకుంటారని ఎంతో నిష్టగా కఠోర దీక్షతో అమ్మ ఉపాసన చేస్తారని ఉపాసకులు తెలియజేస్తున్నారు.

## కనకదుర్గమ్మ సన్నిధిలో వైసీపీ నేతలు



**కోడూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని కోడూరు మండల వైఎస్ఆర్సిపి నేతలు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం దేవస్థానం వద్ద జరుగుతున్న అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, వైసిపి మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎంపిటిసి సభ్యులు బడే హేమ గంగాధర్ రావు, పోతుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురు మర్ధిని దేవిగా అవతారం





**కంకిపాడు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** దేవి శరన్నవరాత్రులు మండల కేంద్రమైన కంకిపాడు పలు గ్రామాల దేవాలయాలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.. కంకిపాడు గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దుష్టుడైన మహిషాసురుని అంతమొందించిన శక్తి స్వరూపిణి మహిషాసుర మర్దిని రూపంలో అమ్మ వారు శుక్రవారం దర్శనమిచ్చా రు. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి రామకృష్ణ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ దేవత అయిన గంగానమ్మకు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సారిని అందజేశారు. ఈడుపుగల్లు కాల్వకట్ట రోడ్డులో శ్రీ దుర్గా భవాని సేవా సమితి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు శుక్రవారం ఉత్సవాల్లో భాగంగా సుమారు 2000 మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు దేవినేని అనిల్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఉప్పలూరు బీసీ కాలనీ భవనారాయణ స్వామి ఆలయంలో దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు భవాని గురుస్వామి కొండవీటి శివయ్య భవాని మాల ధరించిన వారితో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు



**కంకిపాడు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులోని ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నిధులు మంజూరు అయినట్లు మాజీ సి హెచ్ సి చైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ దాత స్వర్గీయ అక్కినేని గోపాలకృష్ణ దానంగా ఇచ్చిన స్థలములో కొరకు ఆసుపత్రి భవన నిర్మాణం జరిగింది. భవనానికి చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో 54 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఏపీఎండిసికి చెందిన సత్యనారాయణ కాంట్రాక్టర్ అంజిరెడ్డి ఆస్పత్రి ప్రాంగణాన్ని పరిశీలించారు. త్వరలో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

## కుటుంబమే దేశానికి, సమాజానికి ఆయువుపట్టు... విఫలమైతే విచ్ఛిన్నమే: బ్రదర్ ప్రకాష్ గంటల



**కాకినాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** కుటుంబ వ్యవస్థ దేశానికి సమాజానికి ఆయువుపట్టు వంటిది అని,కుటుంబ వ్యవస్థ విఫలమైతే సమాజం విచ్ఛిన్నం అవుతుందని ప్రముఖ వర్తమానికులు బ్రదర్ ప్రకాష్ గంటల పేర్కొన్నారు.క్రేగ్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి 150వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసారు.ఈ సందర్భంగా సంఘాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కుటుంబంలో భార్యాభర్తలు ఐక్యత కలిగి క్రమశిక్షణ కలిగిన జీవితం జీవిస్తే తమ పిల్లలకు కూడా అదే మాదిరి జీవితం అలవరచుకోవడం జరుగుతుందని అన్నారు.కుటుంబ పెద్దలలో సఖ్యత, క్రమశిక్షణ లోపిస్తే తమ పిల్లలు సమాజ విచ్ఛిన్న కారులుగా తయారవుతారన్నారు. అనంతరం సంఘ అధ్యక్షుడు డానియేలు డి.జాసన్ మాట్లాడుతూ కాకినాడ కేంద్రంగా తమ సంస్థ సిఎం బిసి ఆధ్వర్యంలో 150 సంవత్సరాలుగా విద్య, వైద్య ఆధ్యాత్మిక సేవలు నిర్విరామంగా అందించడం జరుగుతుందని,ఇంతటి ఘన కీర్తి కలిగిన క్రేగ్ మెమోరియల్ బాప్టిస్టు చర్చికి తాను అధ్యక్షుడుగా ఉండడం దేవ దేవుని దయ అన్నారు.శనివారం కూడా అంతర్జాతీయ వర్తమానికులు బ్రదర్ జి.ప్రకాష్ దైవ సందేశాన్ని అందించారని తెలిపారు.ఈ వార్షికోత్సవం సందర్భంగా చర్చి గాయనీ గాయకులు సుమధుర గీతాలు ఆలపించారు.అలాగే సండే స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన చర్చి చరిత్ర అందరినీ ఆకట్టుకుంది.అనంతరం ప్రేమ విందులో పాల్గొని ఆనందం పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు రెవ.వరప్రసాద్,డా.రంజిత్ కుమార్,సంఘ కార్యదర్శి శైలసాపాల్, కోశాధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యతకు అద్దం పట్టిన అపూర్వ సంఘట



**హనుమాన్ జంక్షన్, అక్టోబరు 11 (వార్తాప్రభ) :** విజయదశమి సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ తల్లి దర్శనానికి కాలినడకన వెళుతున్న భక్తులకు హనుమాన్ జంక్షన్ బాపులపాడు మహాత్మా గాంధీ నగర్ మదీనా మసీదు కమిటీ యస్.కె అహ్మద్ హనుమాన్ జంక్షన్ జనసేన టౌన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో అల్పాహారము పండ్లు త్రాగునీరు మజ్జిగ జనసేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు సమక్షంలో కనకదుర్గమ్మ భక్తులకు అందించడం జరిగింది. హిందూ ముస్లిం క్రిస్టియన్ కులమతాలకు అతీతంగా సహోదర భావంతో ఈ దేశంలో ప్రజలంతా కలిసుండాలని ఈ కార్యక్రమాన్ని తల పెట్టామని ముస్లిం మత పెద్దలు సూచించారు. జనసేన నాయకులు ముస్లిం పెద్దలు హిందువులు అంతా కలిసి ఈ కార్యక్రమాన్ని తల పెట్టాము రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమం ప్రజలకు ఒక మంచి సందేశాన్నిస్తోంది. అభ్యుదయవాదులు మతోన్మాదాన్ని వ్యతిరేకించేవారు మత చందస్తా వాదాన్ని వ్యతిరేకించే వారందరూ కలిసి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని మంచి తలంపుతో నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరికొన్ని ప్రాంతాలలో మతసామరస్యం వర్ధిల్లాలని లక్ష్యంతో మరెన్నో సేవా కార్యక్రమాలు ప్రజలకు చేయాలని కోరుకుంటున్నాను.

# శిల్పారామం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో దసరా ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఐక్యం డాన్స్ కంపెనీ బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారులూ ప్రదర్శించిన అంశాలు గణేశా పంచరత్న,కంజదళయాదాక్షి, దేవి స్తుతి,ఓంకార రూపిణి, తిల్లాన అంశాలను రాహుల్, అనఘా ప్రకాష్,నేహా ప్రమోద్, అనూష,వంధ్య మహేష్, అన్వేష,శుభ,సాధ్వీగా సురేష్ ప్రదర్శించి మెప్పించారు. శంకరానంద కళాక్షేత్ర పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ శిష్య బృంద చే "శ్రీ" నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.దాదాపుగా నలభై మంది కళాకారులూ ప్రదర్శించారు.శ్వేతా ప్రసాద్ గాత్రం,శ్రీధరాచార్య మ్రిదంగం,సాయి కోలంక వయోలిన్ పై సహకరించారు.

# ప్రతి ఊరిలో, ప్రతి గుడిలో జమ్మి మొక్కలు నాటుదాం!!

- జమ్మిచెట్టును రాష్ట్ర వృక్షంగా గుర్తించిన తొలి సిఎం కెసీఆర్
- సంతోష్ రావు "గ్రీన్ ఇండియా ఛాలెంజ్"లో భాగంగా 500 మొక్కలు పంపిణీ
- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర అతిపెద్ద పండగ అయిన విజయదశమి ( దసరా ) సందర్భంగా రామగుండం నియోజకవర్గం ప్రాంతంలోని ప్రతి ఊరిలో, ప్రతి గుడిలో జమ్మి మొక్కలు నాటుదాం అని పిలుపునిచ్చారు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని ఆ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమ వివరాలను వెల్లడించారు చందర్. వేదకాలం నుంచి అందరూ పూజించే జమ్మిచెట్టును రాష్ట్ర వృక్షంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రభుత్వం గుర్తించింది అని తెలిపారు. తెలంగాణలో దసరా నాడు జమ్మిచెట్టుకు పూజలు చేయడం ఆనవాయితీ అని, బంధువులు, కుటుంబ సభ్యులు, మిత్రులతో జమ్మి ఆకులను మార్చుకుని ఆలింగనం చేసుకొని, పెద్ద వారి ఆశీర్వచనం తీసుకొని పండగ వేడుకలను నిర్వహించుకుంటారని అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రావు "గ్రీన్ ఇండియా ఛాలెంజ్"లో భాగంగా 500 మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం విజయదశమి రోజున నియోజకవర్గంలో ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. మొక్కలు పంపిణీ చేసిన సంతోష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. మీడియా సమావేశంలో పలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**జవహర్ నగర్, అక్టోబర్,11:( వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మున్సిపల్ సిబ్బందికి తన సొంత ఖర్చులతో దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూకార్మికులు చేసే సేవలు వెలకట్టలేనివని తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు మరియు మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

## మాజీమంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి



**జవహర్ నగర్, అక్టోబర్,11:(వార్తా ప్రభ)**రాష్ట్ర ప్రజలకు మరియు మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణకు దసరా ఒక ప్రత్యేకమైన వేడుక అని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదనే స్ఫూర్తితో, చెడు మీద మంచి విజయానికి సంకేతంగా విజయ దశమిని జరుపుకుంటారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

# "సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు"





**అడ్డగూడూర్అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి )** అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్రగూడూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు బిక్కేరు వాగులో డీజే సౌండ్స్ తో డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్లి ఒకచోట బతుకమ్మలను ఉంచి ఓకేసి పువ్వేసి చందమామ చిత్తుచిత్తుల బొమ్మ అంటూ మహిళలు ఆడి పాడారు అనంతరం బతుకమ్మలను అందంగా అలంకరించిన వారికి బహుమతులు ప్రకటించిన వారిలో మొదటి బహుమతి కడియం జ్యోతి రెండవ బహుమతి కడియం లలిత కుమారి గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ నిర్వాణ కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం బతుకమ్మలను వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ, మాజీ సర్పంచ్ ఖమ్మం పాటి పరమేష్ ,కూటికంటి రమేష్, చిత్తలూరు అశోక్, చిత్తలూరి రమేష్, చిత్తలూరి రవి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడాలి ఉపేందర్, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు ఆడపడుచులు, బతుకమ్మలతో భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# సమిష్టి కృషితో నాణ్యతతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధ్యం!!

- సంస్థ అభివృద్ధికి ఉద్యోగులందరూ సహకరించాలి
- సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**సమిష్టి కృషితో నాణ్యతతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధ్యం అని వివిధ విభాగాల ఉద్యోగులకు అధికారులకు సూచించారు సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు శుక్రవారం ఏరియా పరిధిలోని జీడీకే 2ఏ గనిలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.... సంస్థ అభివృద్ధికి ఉద్యోగులందరూ సహకరించాలి అని తెలిపారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి అధికారికి సంస్థ సాధించిన ప్రగతి, భవిష్యత్తు కార్యాచరణ, యంత్రాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో ఎస్ఓ టు జిఎం, ఎస్ఓ, ఏరియా ఇంజనీర్, మేనేజర్, కాలరీస్ మేనేజర్, పర్సనల్ మేనేజర్, ట్రేడ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి సేవలో కందుల దంపతులు!!

- దైవ సేవ, సమాజ సేవ మానవత హృదయానికి రెండు కళ్ళు
- సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి భారతీయుడు కాపాడాలి
- రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గ ప్రాంతంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆ దేవి సేవలో తరిస్తున్నారు స్థానిక బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి దంపతులు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వివిధ మండపాలలో కొలువుతీరిన దుర్గా దేవిలను దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, వివిధ అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..... దైవ సేవ, సమాజ సేవ మానవత హృదయానికి రెండు కళ్ళు అని తెలిపారు. సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి భారతీయుడు కాపాడాలి అని సూచించారు. భక్తి సంబంధిత కార్యక్రమాలను నిర్వహిస్తూ నేడు యువత పూజలు, భజన కార్యక్రమాలలో పాల్గొనడం హర్షించదగిన విషయం అని కొనియాడారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు గొప్పవరం

- శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 11 (వార్తాప్రభ)**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 50 మంది లబ్ధిదారులకు (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 21,34,000/- ఇరవై ఒక లక్ష ముప్పై నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అనిప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, పోతుల రాజేందర్,చిన్నోళ్ల శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి,ప్రసాద్,రమణారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# దుర్గామాత పూజలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షుడువాకిటి అనంతరెడ్డి



**వలిగొండ:అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి )**మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా,మాటూరి మొగులయ్య,కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి హాజరయ్యారు. దుర్గామాత ఉత్సవ కమిటీకి అనంతరెడ్డి డీజే సౌండ్ బాక్స్ లకు.20000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు.అన్నదాన నరేష్ యాదవ్,శ్రీకాంత్ గౌడ్,వెంకటేష్ గౌడ్,ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ,బండారు నరసింహారెడ్డి, జక్కిడి నర్సిరెడ్డి,సుక్కా ముత్యాలు,కరుణాకర్ తుమ్మల సంతోష్,నరేష్ రెబ్బ సత్తయ్య అంజయ్య మరి ముత్యాలు కొప్పుల బాలరాజు,కే నరేష్ చిలకమర్రి శ్రీనివాస్ చారి నరేష్ మహేష్ పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# కొవ్వొత్తులతో రతన్ టాటాకు యువకుల నివాళి!!

- రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికి తీరని లోటు
- విలువలతో కూడిన వ్యాపారం చేసిన "బిజినెస్ మాన్" టాటా
- తీవ్ర దిగ్భ్రాంతి, శ్రద్ధాంజలి ఘటించిన కిష్టాపూర్ గ్రామ యూత్




**పెద్దపల్లి/ రామగుండం పోలీస్ కమిషనరేట్: అక్టోబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి )**ప్రముఖ భారతీయ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికి తీరని లోటు అని తీవ్ర దిగ్భ్రాంతి, శ్రద్ధాంజలి ఘటించినారు కిష్టాపూర్ గ్రామ యూత్. ఈ మేరకు గురువారం రాత్రి గ్రామంలో కొవ్వొత్తులతో రతన్ టాటాకు ఘన నివాళులు అర్పించారు ఆ గ్రామ యువత. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. రతన్ టాటా మృతి పారిశ్రామిక అభివృద్ధికి తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. విలువలతో కూడిన వ్యాపారం చేస్తూ వ్యాపారం అంటే కేవలం ఆదాయం మాత్రమే కాదని అభిమానం ఆత్మీయత అని నిరూపించిచారన్నారు.

# దివంగత గాయత్రి కి ఘన నివాళులు అర్పించిన కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి



**కూకట్ పల్లి,అక్టోబర్11 (వార్తాప్రభ):**సినీ హీరో రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో నేడు కేపి. హెచ్.బి కాలనీ ఇందు ఫార్చ్యూన్ ఫిల్డ్స్ లోని ఆయన నివాసంలో తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు, తమిళనాడు తెలుగు యువ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, ఎం.ఎం.ఆర్ క్రియేషన్స్ చైర్మన్ మంద మల్లికార్జున్ రెడ్డి తో కలిసి రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గాయత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ తో తమకు ఎనలేని బంధం ఉందని, నవోదయం అనే సినిమా నుండి తమకు పరిచయం ఏర్పడిందని వారి కుటుంబ సభ్యులతో కూడా మంచి అనుబంధంగా ఉందని అన్నారు. చిన్న వయసులోనే గాయత్రీ కి ఇలా జరగడం ఎంతో బాధను కలిగించింది అందర్నీ నవ్వించే రాజేంద్రప్రసాద్ కుటుంబంలోనే నేడు ఈ విషాద ఘటన జరగడం ఎంతో బాధాకరమైన విషయమని ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 (వార్తాప్రభ) :** సమాజంలో అయినవారి ఆదరణ లేక అనాధలుగా మారుతున్న వృద్ధులను సమాజం ఆదుకోవాలని సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, మహానది పత్రిక ఎడిటర్ మామిడి సోమయ్య అన్నారు. అందరు ఉన్నా, కొందరు తల్లిదండ్రులు ఎవరూ లేని అనాధలుగా మారుతున్నారని, తల్లిదండ్రులను అనాధలను చేయడం సరైంది కాదని అన్నారు. శుక్రవారం ఆయన తన తండ్రి మామిడి రామయ్య 14వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ వివేకానంద నగర్ లో స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత వృద్ధాశ్రమంలో వృద్ధుల కోసం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...నిరుపేద అనాధ వృద్ధులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి సేవలు అందిస్తున్న స్పందన ఫౌండేషన్ ఆశ్రమం నిర్వాహకులను అభినందించారు. తన తండ్రియైన మామిడి రామయ్య పేరిట ఏర్పాటు చేసిన మామిడి రామయ్య ఫౌండేషన్ (ఎంఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఇతర సందర్భాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ఇలాంటి అనాధ వృద్ధులను, పిల్లలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు.



# ఎడిటోరియల్

## పోలవరం... కండిషన్ల శాపం!

ఏపీకి జీవనాడి అనదగ్గ ఏకైక ప్రాజెక్టు పోలవరం. నిజానికి ఇది బ్రిటిష్ వారి హయాంలో 1940 టైం లో ప్రతిపాదించబడింది. అప్పట్లో రెండవ యుద్ధం గొడవలలో బ్రిటిష్ పాలకులు ఉండడంతో దీనిని టేకప్ చేయలేదు కానీ లేకపోతే ఏనాడో పూర్తి కావాల్సింది. చిత్రమేంటి అంటే దాదాపుగా ఎనిమిది దశాబ్దాలు నిండుతున్నా స్వతంత్ర భారతంలో ఈ ప్రాజెక్ట్ ని పూర్తి చేసుకోలేకపోవడం. ఈ ప్రాజెక్ట్ కి కదలిక తెచ్చింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అయితే విభజన తరువాత జాతీయ ప్రాజెక్ట్ గా ప్రకటించి ఒక వరం ఇచ్చింది నాటి కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం. అయితే 2014 నుంచి అధికారంలో ఉన్న బీజేపీ మాత్రం ఎందుకో పోలవరం ప్రాజెక్టు విషయంలో ఉదాశీనంగా వ్యవహరిస్తోంది అన్న విమర్శలు ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు అంచనా వ్యయం నానాటికీ పెరిగిపోతోంది. అయినా కేంద్రం ఇచ్చేది మాత్రం పిసరంత ఉంటోంది. గత పదేళ్లుగా కేంద్రం పోలవరానికి ఇచ్చింది అచ్చంగా 15 వేల కోట్లు అనే చెప్పాల్సి ఉంది. ఈ రోజుకు పోలవరం ప్రాజెక్ట్ సరికొత్త అంచనాలు వేసుకుంటే కనుక 70 వేల కోట్లు పై దాటి ఉన్నా ఆశ్చర్యం లేదు. యుద్ధ ప్రాతిపదికన ఈ ప్రాజెక్ట్ ని పూర్తి చేస్తేనే ఫలితం ఉంటుంది. వ్యయం కొండంత పెరగకుండా ఉంటుంది. అయితే కేంద్రం చేతులలో నుంచి ఈ ప్రాజెక్ట్ ని ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం తీసుకోవడం మొదట మంచిదే అనుకున్నా ఇపుడు ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిధుల కోసం ప్రతీ సారీ కేంద్రం వైపే చూడాల్సి వస్తోంది. ఏపీ ప్రభుత్వం తన స్వీయ పర్యవేక్షణలో తొందరగా ఈ ప్రాజెక్ట్ ని పూర్తి చేస్తుంది కానీ దానికి తగిన నిధులను ఎప్పటికప్పుడు ఇస్తేనే కదా పూర్తి అయ్యేది అన్న మాట ఉంది. పోలవరం విషయంలో ముందుగా ఏపీ ప్రభుత్వం ఖర్చు చేస్తే రీఅంబర్స్ మెంట్ కింద కేంద్రం ఆ సొమ్ములు తిరిగి ఇస్తుంది. అయితే ఈ ప్రాసెస్ కూడా సుదీర్ఘంగా సాగడం వల్ల పెట్టిన ఖర్చుకు వచ్చిన దానికి మధ్య బోలెడు గ్యాప్ తో మరింత వ్యయమే అవుతోంది. జాతీయ ప్రాజెక్ట్ మీద కేంద్రం బాధ్యత మరింత ఎక్కువగా తీసుకోవడమే కాదు ఎప్పటికపుడు నిధులను తానే విడుదల చేస్తూ అడ్వాన్స్ గా కూడా ఇస్తే ఏపీ ప్రభుత్వం సత్వరం పూర్తి చేస్తుంది కదా అన్నది కూడా ఉంది. ఇదిలా ఉంటే పోలవరం విషయంలో కేంద్రం పదేళ్ళ చరిత్రలో తొలిసారిగా తాజాగా అడ్వాన్స్ నిధులను విడుదల చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2,348 కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యాయి. అయితే ఇందులో 75 శాతం ఖర్చు చేస్తేనే తరువాత నిధులు విడుదల చేస్తామని కేంద్రం కండిషన్ పెట్టింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ధృవీకరణ తప్పనిసరి అని అంటున్నారు. అంతే కాదు ఇచ్చిన సొమ్ముని సంబంధిత పనులకే ఖర్చు చేయాలని మరో కండిషన్ పెట్టింది. ఒకవేళ పనులు ఆలస్యమైతే స్పష్టమైన కారణాలను గుర్తించాలని పేర్కొంది. పోలవరం పనులను పూర్తి చేసేందుకు కో ఆర్డినేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. ఇపుడు ఇస్తున్న నిధులను ఒప్పందంలో పేర్కొన్న మేరకే ఖర్చు చేయాలి. ఈ నిధులకు సంబంధించిన ఖాతాలను కాగ్ అధికారులకు అందుబాటులోకి ఉంచాలని కూడా స్పష్టం చేసింది. ఇక ఈ ప్రాజెక్టు విషయంలో ఏదైనా వృధా ఖర్చు పెడితే దానికి కేంద్ర ఖాతాలో వేయరాదు అని మరో కండిషన్ ఉంది. ఒక ప్రత్యేక ఖాతాను తెరచి దాని నుంచే పోలవరం నిధులను డ్రా చేసుకోవాల్సి ఉంది. చేసిన ప్రతీ పనికీ రశీదుకు ఇవ్వాలి, దానికి పోలవరం అథారిటీకి సమర్పించాలని కచ్చితమైన ఇంకో కండిషన్ పెట్టారుదీంతో ఇన్ని కండిషన్లు పెడుతూ ఇచినది చూస్తే గోరంత ఉందని ఇలా అయితే ఎప్పటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందని అంటున్నారు. కేంద్రంలో ఎండీయే ప్రభుత్వం ఉంది, ఏపీలోనూ అదే ప్రభుత్వం ఉంది. మరి ఉదారంగా నిధులను విడుదల చేస్తూ ఒక కాల పరిమితిలో పోలవరం పూర్తి అయ్యేలా కేంద్రం వేగవంతమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది కదా అని అంటున్నారు. ఇలా పిసరంత ఇస్తూ బోలెడంత కండిషన్లు పెడితే ఏపీకి పోలవరం వరంగా ఎపుడు మారుతుంది అని అంతా అంటున్నారు.

## దుర్గమ్మని దర్శించుకున్న జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 11, (వార్తా ప్రభ ప్రతినిధి):** విజయదశమి శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడలోని శ్రీ మహిషాసుర మర్దనీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మ వారిని జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, జనసేన పార్టీ విజయవాడ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, జనసేన నాయకులు రాజేశ్వరి, తిరుపతి అనూష, సాయి శరత్, తదితరులు పాల్గొన్నారు.

## విజయ దశమి సందేశం




దసరా వచ్చింది
సరదా తెచ్చింది
ఎద ఎదలో మోదము
మెండుగా నింపింది
ప్రతి మదిని విజయ దశమి
ప్రేమగా తాకింది
అవనిలోన అందరికి
శుభములే పలికింది
అంతరాలే మరచి
హాయిగా బ్రతకమంది
మన దేశ సమైక్యత
అంతటా చాటమంది
విజయ దశమి సందేశం
వినయంతో వినరండీ
అక్షరాల ఆదేశం
శిరసావహించండీ!

**-గద్వాల సోమన్న**
9966414580

## దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు ,అక్టోబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):** జిల్లా ప్రజలకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి మరియు దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి అని ఆయన పేర్కొన్నారు .దసరా పండుగ జిల్లా ప్రజలందరికీ మేలు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి అక్టోబర్ 11 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత భువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవత అపరాజిత దేవిగా భక్తులు ఆరాధిస్తారని, దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా, దుర్గముడనే రాక్షసుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని దారపనేని అన్నారు. పంచ ప్రకృతి మహా స్వరూపాల్లో మొదటిది దుర్గా రూపమని, భవ బంధాలతో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి, మోక్షాన్ని ప్రసాదించే దుర్గామాత కోటి సూర్య ప్రభలతో వెలుగొందే అమ్మవారిని అర్చిస్తే శత్రు పీడనం తొలగిపోయి సర్వాత్ర విజయం ప్రాప్తిస్తుందని అందుకే దసరా పండుగను విజయదశమి గా పిలుస్తారని దారపనేని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబం విజయదశమి పండుగ పర్వదినాన కనకదుర్గ అమ్మవారిని పూజించి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## 39 వ,డివిజనులో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్ పి శివనాధ్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 39 వ డివిజన్ క్వారీ సెంటర్లో కనకదుర్గమ్మ సేవా సమితి వారి ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శివనాధ్ (చిన్ని) విచ్చేసి మహిషాసుర మర్దిని దేవికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొప్పురావురి తేజ,నక్కా కృష్ణ,చెక్కా సత్యనారాయణ,కొత్తా ఫణి, నక్కా బాలాజీ, సింగంరెడ్డీ ప్రదీప్ రెడ్డి, కె శివ శర్మ, వేలుమూరి అయ్యప్ప,కుప్పిలి నాగబాబు,కండవెల్లి సాంబశివయ్య,పాశం ధర్మ కుమార్,నక్కా వెంకట్రామయ్య,నేరెళ్ళ నవీన్ కుమార్, మేడూరి భువన కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మహర్నవమి సందర్భంగా సిటీ ఆర్మ్ డ్ రిజర్వ్ కార్యాలయంలో ఆయుధాలకు పూజ నిర్వహించిన పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సాంప్రదాయ పద్ధతులను పురస్కరించుకుని ఆనవాయితీగా దసరా శరన్నవరాత్రులలో మహర్నవమి రోజున విజయవాడ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో మరియు అన్ని విభాగాలలో ఆయుధాలకు పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మహర్నవమి సందర్భంగా శుక్రవారం విజయవాడ సిటీ ఆర్మ్ డ్ రిజర్వ్ కార్యాలయం నందు ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషన్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ దంపతుల ఆధ్వర్యంలో ఆయుధాలకు మరియు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ. బి. టి. ఎస్. ఉదయరాణి ఐ. పి. ఎస్. , ఏ.ఆర్ ఏ.సి.పి. లు డి. ప్రసాద్ , కృష్ణంరాజు , ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హతే లేదు

■ ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యం ■ మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ ■ గొల్లపూడిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం.




**విజయవాడ రూరల్ అక్టోబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత కూడా లేదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసే వరకు ప్రతి కార్యకర్త యుద్ధంలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలను అభివృద్ధి చేయకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంతంపై పగబట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు రాకుండా అడ్డుకున్నారని, ముఖ్యంగా అమరావతి రాజధానిని చేయటాన్ని జీర్ణించుకోలేక జగన్మోహనరెడ్డి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని దత్త కళ్యాణమండపంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ మహాకూటమి ముఖ్యనేతల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం, పట్టభద్రులకు ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తో పాటు, మాజీమంత్రి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా), విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం,శాసనమండలి సభ్యులు, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొన్నారు. ముందుగా అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వరదల్లో కూడా బురద రాజకీయాలు చేయటం జగన్ గారి నైజమన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు కనీసం వీసమెత్తు సాయం కూడా చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మహాకూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశాడని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ గల వ్యక్తి ఆలపాటి రాజా గారు అన్నారు. సార్వత్రిక ఎన్నికల తరహాలోనే ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక ఎమ్మెల్యే వసంత పూజలు



**విజయవాడ రూరల్ అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి):–** వరప్రదాయిని, శక్తిస్వరూపిణి, దుర్గాదేవి అమ్మవారికి విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని జరిగిన పూజల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్,సతీమణి శ్రీమతి శిరీష పాల్గొన్నారు. దురాచారాలను, దుర్మార్గాలను, దుస్థితులను రూపుమాపే శక్తిస్వరూపిణి దుర్గామాత. ఆశ్వయుజ శుద్ధ అష్టమి, దుర్గాష్టమిగా మిక్కిలి శ్రేష్టమైన పర్వదినం అయిన శుక్రవారం దుర్గాస్వరూపిణిగా అమ్మవారిని అలంకరించి, షోడశోపచారాలతో ఆరాధించారు. అమ్మవారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ గావించారు. సకల సంపదలతో పాటు ఆయురారోగ్యాలు చేకూరుతాయి. లోక కళ్యాణార్థం శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ పూజ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ రెవిన్యూ భవన్ లో జరిగిన సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రదేశ్ మీడియా అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ గారిని ను సత్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు... **(వార్త ప్రభ) విజయవాడ**

## సబ్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏడి నాయక్



**కలువాయి అక్టోబర్ 11 (వార్తాప్రభ)** మండల సబ్ స్టేషన్ ను గూడూరు డివిజన్ విద్యుత్ శాఖ ఎడి నాయక్ సందర్శించారు. విద్యుత్ సమస్యలు లేకుండా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని ఎడి నాయక్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు జాగ్రత్తలు పాటిస్తూ సేవలు అందించాలన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. డిపార్ట్మెంట్ పరంగా ఉన్న విద్యుత్ సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారికి తెలిపారు. అనంతరం సబ్ స్టేషన్ నీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలువాయి కుల్లూరు చింతలాత్మకూరు సబ్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘాట్ల పైన రెడ్ క్లాత్ ఉండకుండా కన్వేయర్ బెల్ట్ ద్వారా నిర్వహణ పరిశీలన

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం దసరా నవరాత్రుల ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. సీతమ్మ పాదాలు దగ్గర ఉన్న కన్వీయర్ బెల్ట్ ద్వారా తీస్తున్న రెడ్ క్లాత్ ని పరిశీలించారు. రెడ్ క్లాత ఘాట్ల పైన ఎక్కడ ఉండకుండా పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని అక్కడున్న సిబ్బందిని ఆదేశించారు. దసరా



నవరాత్రుల ఉత్సవాల్లో అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నవరాత్రులలో విజయవాడ నగరపాలక సంస్థ వారు చేసిన ఏర్పాట్లలో ఎటువంటి లోటు లేకుండా చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ, త్రాగునీరు అందించడంలో ఎటువంటి లోపం లేకుండా క్యూలైన్ల వద్దనే అందిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వైయస్ఆర్ జక్కంపూడి కాలనీ లో పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వాళ్ల సమస్యలను త్వరగా పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మహిషాసుర మర్దిని అలంకారంలో కన్యకా పరమేశ్వరి

**అనుమసముద్రంపేట అక్టోబర్ 11 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిషాసుర మర్దిని అలంకారంలో కన్యకా పరమేశ్వరి దర్శనమిచ్చారు. అమ్మవారికి కావలసిన పూజా సామాగ్రిని ఉభయ దాతలు రాజా వెంకట రమణయ్య దంపతులు అతని కుమారులు రాజా హరి కిషోర్ రాజా అవినాష్ రాజా కొండల రావులు అందజేశారు. ఈ సందర్భంగా పూజారి అమ్మవారిని మహిషాసుర మర్దిని అలంకారముగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వింగ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ నిత్యవసర సరుకుల పంపిణీ



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 11(వార్తా ప్రభ ప్రతినిధి):-** వింగ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఒంగోలు వారి ఆధ్వర్యంలో కొటికలపూడి గ్రామం దళితవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సంస్థ ప్రెసిడెంట్ చింతపల్లి రామకృష్ణ చేతుల మీదుగా వరద బాధితులకు 200 కిట్లు రైస్ బ్యాగ్, పెసరపప్పు, చింతపండు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలం లో ప్రజలకు తమ వంతు భాధ్యత గా సరుకులు పంపిణీ చేయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంస్థ వైస్ ప్రెసిడెంట్ గుడివాడ బాబ్జి, ప్రాజెక్ట్ మేనేజర్ మల్లికార్జున రావు, కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ పులి అరుణ, పులి దాసు, క్రీస్తుసంఘం పాస్టర్ సీమోను తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పట్టు వస్త్రాల సమర్పణ



**విజయవాడ,అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఏడుకొండల పై కొలువై ఉన్నదేవ దేవుడు కలియుగ దైవం పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం తరపున శుక్రవారం కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. సహాయ కార్య నిర్వహణ అధికారి బి. దొరస్వామి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు తోడుకొని వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, సిబ్బందికి ఇంద్రకీలాద్రి కార్యనిర్వాహణాధికారి కె.ఎస్. రామరావు, ఉప కార్యనిర్వాహణాధికారి రత్నరాజు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శాస్త్రి స్వాగతం పలికారు. వేద పండితులు మేళ తాళాలతో సాంప్రదాయ బద్ధంగా అమ్మవారి అంతరాలయానికి తోడుకొని వెళ్లారు. అంతరాలయంలో మహిషాసుర మర్దని అలంకారంలో కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈఓ రామారావు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రం, అమ్మవారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఎస్. కళాబాయి, బిఎస్ ప్రియదర్శిని,బి. భరత్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గీతకార్మికులు రక్షణ కోసమే ‘కాటమయ్య రక్షణ కిట్లు’

రద్దు చేసిన సొసైటీలను పునరుద్దరించాలి.
కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని,
రూ. 3.50లక్షల విలువ చేసే కిట్లను గీత కార్మికులకు అందించిన ఎమ్మెల్యే.





**కొత్తగూడెం, అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెంలో విధినిర్వహణలో గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేస్తోందని, ప్రతి కార్మికుడు కిట్ల పంపిణీని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. నియోజకవర్గ పరిధిలోని 25 మంది శిక్షణ పూర్తిచేసుకున్న లబ్దిదారులకు మంజూరైన 3.50లక్షల విలువచేసే కాటమయ్య కిట్లను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయన పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత సోసియేటీలను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని, దీంతో కార్మికులకు ఎక్సయిజ్ శాఖా నుంచి గుర్తింపు కార్డు జారీ అయ్యే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల భీమా, పరిహారం, ఇతర సంక్షేమ పథకాలకు కార్మికులు అర్హత కోల్పోతున్నారన్నారు. తక్షణమే రద్దు చేసిన సొసైటీలను పునరుద్దరించాలని, సొసైటీలతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఎక్సయిజ్ శాఖకు సూచించారు. సింగరేణి ప్రాజెక్టులు, నీటి ప్రాజెక్టులతో చెట్లను కోల్పోతున్న కుటుంబాలకు, సోసియేటీలకు వనాల పెంపకానికి జీవో 560 ప్రకారం ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాటమయ్య రక్షణ కిట్లను గీత కార్మికులు సద్వినియోగం చేసుకొని ఆర్ధికంగా ఎదగాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, బిసి సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, ఎక్సైజ్ సీఐ జయశ్రీ, గీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సాంబయ్య, నర్సింహారావు, లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహిషాసుర మర్దనిదేవి గా దర్శనమిచ్చిన చిట్టినగర్ అమ్మవారు

**అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ కేశినేని చిన్ని, ప్రిన్సిపల్ సెక్రెటరీ సిసోడియా**



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 11 : (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దని దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసిరెడ్డి సుభాష్ , విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్ (చిన్ని ), ఏపీ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆర్ పి. సిసోడియా తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వారికి ఆలయ పాలక కమిటీ వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనానంతరం శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. మహార్నవమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి



అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పి.సి ), గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ



దసరా సందర్భంగా ప్రతి నిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. దేవస్థానంలో దసరా సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆయా కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసు, బెవర సాయి సుధాకర్, మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, తొత్తడి భరత్ కుమార్ , పోతిన సాంబశివరావు, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అపన్న హస్తంతో మేటి పశ్చిమగోదావరి జిల్లా

- ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకున్న కలెక్టర్ చదలవాడ నాగరాణి
- జిల్లా తరపున రూ. 1,17,75,351 చెక్కును సిఎంకు అందించిన కలెక్టర్
- లక్షలాది రూపాయలు వెచ్చించి తొలివారం ఆహార పదార్థాల పంపిణీ
- కలెక్టర్ చదలవాడ నాగరాణి చొరవ, ప్రోత్సాహంతో విరాళాల వెల్లువ

**అమరావతి అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కొనసాగిన వరద సహాయక చర్యలకు అండదండలు అందించటంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు మేమున్నామంటూ తొలి వరుసలో నిలిచారు. ప్రభుత్వాధినేత పిలుపు మేరకు సేకరించిన విరాళాల మొత్తం రూ. 1,17,75,351లను శుక్రవారం అమరావతిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడికి అందించారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశకత్వంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి కలెక్టర్ ఈ సందర్భంగా సిఎంకు వివరించారు. యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వరదల వేళ జిల్లా నుండి వారం రోజుల పాటు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు, ప్రజల అండదండలతో లక్షలాది రూపాయల విలువ కలిగిన ఆహార పదార్థాలను ప్రత్యేక వాహనాల ద్వారా విజయవాడ తరలించామన్నారు. పరిస్థితులు చక్కబడిన తర్వాత వరద బాధితులకు నిత్యవసరాలు, దుస్తులు, తదితర అవసరాలకు ఆర్థిక ప్రయోజనం అందచేయలన్న సిఎం పిలుపు మేరకు, అన్ని వర్గాల ప్రజలను ప్రోత్సహించి విరాళాలు సేకరించామని తెలిపారు. ఈ క్రమంలో మంచి పనితీరును ప్రదర్శిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్ చదలవాడ నాగరాణిని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా సిఎం సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ కార్యక్రమాలలో డ్రోన్ సేవలను వినియోగించుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా హస్తకళా నైపుణ్యంతో తీర్చిదిద్దిన చంద్రబాబు చిత్రాన్ని బహుకరించారు. విరాళాల వెల్లువ ఇలా : భీమవరం బివి





రాజు విద్యాసంస్థలు అత్యధికంగా రూ. 25 లక్షలు, ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ రూ. 11,76 904, రెవెన్యూ ఉద్యోగులు రూ. 7,62,039 విరాళాన్ని అందించి గొప్పతనాన్ని చాటుకున్నారు. రైతులకు అండగా నిలిచే సహకార సంఘాలు రూ. 6,05,053, స్వామి వివేకానంద సేవాసమితి, శ్రీ గోపికృష్ణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, భీమవరం హాస్పిటల్స్ యాజమాన్యం రూ. 5 లక్షలు చొప్పున అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. మిలటరీ అసోసియేషన్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన సమాఖ్య సంఘం, మోహన్ పెట్రోల్ బంక్ యజమాన్యం, చిన్నారులు వారు దాచుకున్న మొత్తాన్ని అందజేయడం, ఇలా ఒకరు, ఇద్దరు కాదు వేలాదిమంది వారి ఆపన్న హస్తం అందించారు. గొల్లలకోడేరు కు చెందిన సుమారు 80 సంవత్సరాల వయవృద్దురాలు దాట్ల పరిపూర్ణావతి స్వయంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పదివేల రూపాయలు అందించడంలో అమె ఔదార్యం వెలకట్టలేనిదిగా నిలిచింది.

# సన్న చిన్నకారు రైతుల జీవితాలను మార్చుతున్న ప్రకృతి వ్యవసాయం

- నీతి ఆయోగ్ బృందం ప్రశంస



**గన్నవరం/ఉంగుటూరు, అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి )**రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ ద్వారా ఏపీసీఎన్ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) పేరుతో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆదర్శనీయమని, ప్రత్యేకించి చిన్న సన్నకారు రైతుల జీవనోపాధిని మార్చడానికి ఆర్ వై ఎస్ఎస్ చేస్తున్న కృషిని, సామర్థ్యాన్ని నీతి ఆయోగ్ గౌరవ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ ప్రశంసించారు. రాబోయే రెండు రోజుల్లో క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమ విజయాన్ని గమనించడం ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై సంపూర్ణ అవగాహన కోసం నీతి ఆయోగ్ గౌరవ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో కూడిన బృందం గురువారం ఏలూరు, కృష్ణా జిల్లాలలో పర్యటించింది. తొలుత కృష్ణా జిల్లాలోని ఉంగుటూరు మండలం, ఆత్కూరులోని స్వర్ణ భారత్ ట్రస్ట్ శిక్షణ భవనంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి విజయ కుమార్ బృంద సభ్యులకు “ఏపీసీఎన్ఎఫ్” గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత, సార్వత్రిక సూత్రాలు, అమలుతీరు, లక్ష్యాలు, మోడల్స్ తదితర అంశాలను తెలియజేశారు. ఈ సంధర్భంగా టి విజయ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2016వ సంవత్సరంలో 40 వేల మంది రైతులతో మొదలైన ప్రకృతి వ్యవసాయం ఇప్పటికీ 10 లక్షల మంది రైతుల వరకు చేరుకుందని, ప్రభుత్వాలతో పాటు అజీమ్ ప్రేమజీ, కో ఇంపాక్ట్, కేఎఫ్ డబ్ల్యూ తదితర సంస్థల మద్దతుతో కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నట్లు చెప్పారు. 2018వ సంవత్సరంలో 11 మందితో మొదలైన పిఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) ప్రస్తుతం వేల ఎకరాలకు విస్తరించిందని అన్నారు. ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్స్ ద్వారా అంతర పంటలను ప్రోత్సహిస్తూ ప్రకృతి వ్యవసాయంలో రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంధర్భంగా బృంద సభ్యుల్లో ఒకరైన వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కమిషనర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ 365 రోజుల గ్రీన్ కవర్, ఆదాయ ఉత్పత్తి, కార్మిక అవసరాలు, దిగుబడి వంటి క్లిష్టమైన అంశాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను బలోపేతం చేయడానికి జీవామృతం, ఘనజీవామృతం వంటి జీవ ఉద్దీపనలపై మరింత పరిశోధన చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఐ కార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సురేష్ కుమార్ చౌదరి ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిపై తన ఆసక్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా కరవు ప్రాంతంగా పేరుబడ్డ అనంతపురంలో ఈ విధానం ఆరంభించడం విశేషం అన్నారు. ఆ ఆవిష్కరణలతో రాష్ట్రవ్యాప్తంగా రైతులను అనుసంధానం చేసేందుకు మరిన్ని పరిశోధనలను ఆయన ప్రోత్సహించారు. ఐ కార్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ (అగ్రోనమీ, అగ్రోఫారెస్ట్రీ %డ% క్లైమేట్ చేంజ్) డాక్టర్ రాజ్బీర్ సింగ్ ప్రకృతి వ్యవసాయంలో సాధిస్తున్న విజయాలను ఆమోదిస్తూ రాష్ట్రంలో గమనించిన పంటల వైవిధ్యతను ప్రశంసించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మింగ్ సిస్టమ్స్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ రైతులతో సంభాషించడానికి ఆసక్తిని ప్రదర్శిస్తూ సైన్స్, ప్రకృతి వ్యవసాయం ఏకీకరణ గురించి, ముఖ్యంగా తెగుళ్ల నిర్వహణలో పంటల వైవిధ్యం పాత్ర గురించి మరింత తెలుసుకోవడానికి తన ఆసక్తిని కనబరిచారు. నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ నీలం పటేల్ ఆహార భద్రత ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ బొటానికల్ ఎక్స్ట్రాక్ట్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, బయో ఎరువుల పరీక్షలను మెరుగుపరచడానికి రాష్ట్రాన్ని ప్రోత్సహించడం, సరైన మోతాదు పరీక్షను నిర్ధారించడం గురించి చర్చించారు. ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ స్థిరమైన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను మరింత పరిశోధించడం, విద్యాపరమైన ప్రయత్నాల ద్వారా వాటి అభివృద్ధికి తోడ్పడవలసిన అవసరాన్ని తెలియజేశారు. నీతి ఆయోగ్ వ్యవసాయం, అనుబంధ రంగాల నిపుణులు పరేమల్ బనాఫర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని అభ్యసిస్తున్న రైతులకు మార్కెట్ సౌకర్యాలు కల్పించడం, విస్తరణపై ప్రకృతి వ్యవసాయ రైతులకు మరింత మద్దతు అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యానవన, మత్స్య శాఖ ముఖ్య కార్యదర్శి బాబు ఏ, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ డిల్లీరావు, రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసరావు, ఏపీసీఎన్ఎఫ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, రైతు సాధికార సంస్థ ముఖ్య కార్య నిర్వహణాధికారి బి. రామారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్ ఆనంద్ తో పాటు ఇతర సీనియర్ అధికారులు, డాక్టర్ డీవీ రాయుడు, గోపీచంద్, జాకీర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏడుకొండల వాడికి ఎంత ప్రాధాన్యతతో లడ్డుకూ అంతే.. మరో ఘనత సాధించిన శ్రీవారి లడ్డూ..!

తిరుమల లడ్డు. కొండల రాయుడికి ప్రీతిపాత్రమైన ఈ లడ్డు ఏడుకొండలంత కీర్తిని సొంతం చేసుకుంది. విశ్వవ్యాప్తంగా విస్తరించింది. అంతే కాదు పేటెంట్ హక్కుల్ని సాధించుకుంది. శ్రీవారికి ప్రసాదాలు ఎన్ని ఉన్నా భక్తులకు ప్రీతిపాత్రమైన తిరుమల లడ్డు తిరుగులేనిదిగా మిగిలింది. నైవేద్య ప్రియుడిగా నేటికీ ప్రియంగా ద్వాపర యుగం నాటి అలవాటును కలియుగంలోనూ మరువకున్న శ్రీవారికి రోజు ఎన్నో నైవేద్యాలు. ఎన్నెన్నో నివేదనలు. తెల్లవారుజామున 5 గంటల నుంచి తొలి నైవేద్యం సమర్పించే అర్చకులు పులిహోర, పొంగలి, దద్దోజనం సీరా, రవ్వ కేసరి, చక్కెర పొంగలి తదితర అన్న ప్రసాదాలతో పాటు పెరుగన్నం, లడ్డూలు, వడలు, అప్పాలు తదితర పిండి వంటలు మాత్రమే కాదు మినప దోసెలు, మునుగోరు, (మిరియాల అన్నం) కదంబం, క్షీరన్నం శ్రీవారి నైవేద్యాలు. ఇలా భోజన ప్రియుడికి ఎన్నో ప్రసాదాలు పెట్టినా వెంకన్నకు, ఆయన భక్తకటికి అత్యంత ప్రతిపాదమైనది లడ్డూనే. తిరుమల ఆలయంలో పల్లవుల కాలం నుంచి ప్రసాదాలు మొదలయ్యాయని చరిత్ర చెబుతోంది. రెండవ దేవరాయలు కాలం నుంచి ప్రసాదాల సంఖ్య మరింత పెరిగింది. రెండవ దేవరాయుల కాలంలో మంత్రిగా పనిచేసిన శేఖర మల్లన్న ఆలయ ప్రసాదాల కోసం అనేక దానాలు చేయగా అప్పుడే శ్రీవారికి నైవేద్య వేళలు కూడా ఖరారు అయ్యాయి. అప్పట్లో కొండమీద భోజన సదుపాయాలు లేకపోవడంతో భక్తులకు పంచే ప్రసాదాలే వారి ఆకలి తీర్చేవి. భక్తులకు అందించే ప్రసాదాలను తిరుప్పొంగంగా పిలిచే ఆలయ అర్చకులు ఆ తర్వాత సుఖియం, అప్పం, వడ, అత్తిరసం, మనోహరపడి ప్రసాదాలను ప్రవేశపెట్టారు. వీటిలో వడ మినహా మరి ఏది ఎక్కువ రోజులు నిల్వ ఉండే పరిస్థితి లేకపోవడంతో వడకు డిమాండ్ పెరిగింది. ఇది గుర్తించిన అప్పటి మద్రాస్ ప్రభుత్వం 1803 నుంచి శ్రీవారి ఆలయంలో ప్రసాదాలను విక్రయించడం ప్రారంభించింది. అప్పుడే లడ్డుకు ముందు రూపమైన బూందీ ని ప్రసాదంగా విక్రయించడం ప్రారంభమైంది. అది కాస్త చివరకు 1940లో లడ్డుగా స్థిరపడింది. ఇక 1950లో తిరుమల తిరుపతి దేవస్థానము పాలకమండలి పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా లడ్డూ తయారీకి వాడాల్సిన సరుకుల మోతాదు దిట్టంను పెంచుతూ వచ్చింది. వాస్తు ప్రకారం ఆగ్నేయ మూల ఆలయంలో నిర్మించిన పోటులో ప్రసాదాలు తయారు చేస్తుండగా, శ్రీవారి పోటుకు ముందు శ్రీనివాసుని తల్లి వకుళ మాత కొలువై ఉంటుంది. తల్లి రుచి చూసిన తర్వాతే అన్నట్లు పోటులో తయారుచేసిన ప్రసాదాలను వకుళ మాత ముందు కొంతసేపు ఉంచిన తర్వాత స్వామివారికి నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఆలయంలోని సంపంగి ప్రాకారం ఉత్తరభాగాన తయారు చేస్తున్న లడ్డు అన్నింటా తనదే అగ్రస్థానం అంటోంది. ఆస్థానం లడ్డు, కళ్యాణోత్సవం లడ్డు, ప్రోక్తం లడ్డు అని మూడు రకాల లడ్డూలను తయారు చేస్తున్న టీటీడీ ఆస్థానం లడ్డును ప్రత్యేక ఉత్సవాల సందర్భాల్లోనే తయారు చేస్తోంది. 750 గ్రాముల బరువు ఉండే ఈ లడ్డును కేవలం గౌరవ అతిథులకు మాత్రమే అందిస్తుంది. దీన్ని దిట్టం లో ఖరారు చేసిన మోతాదు కన్నా ఎక్కువ నెయ్యి ముంత మామిడి పప్పు, కుంకుమపువ్వుతో ప్రత్యేకంగా తయారు చేస్తున్న టీటీడీ కల్యాణోత్సవం లడ్డును ఆర్జిత సేవలో పాల్గొనే గృహస్థులకు అందజేస్తుంది. ఇక చిన్న లడ్డు కంటే రుచికరంగా ఉండే కళ్యాణం లడ్డు ధర రూ. 200 కాగా మూడో రకం లడ్డూ నే భక్తులకు లభించే లడ్డు ప్రసాదం. ఈ లడ్డు ధర ప్రస్తుతం రూ. 50 కాగా ఈ లడ్డు బరువు 175 గ్రాముల వరకు ఉంటుంది. 1940 తొలి రోజుల్లో లడ్డూ రేటు 8 అణాలే ఉండగా ఆ తరువాత రెండు రూపాయలకు విక్రయించగా మెల్లమెల్లగా నాలుగైదు ఆపై పది రూపాయలకు పెరిగింది. ఆ తర్వాత రూ. 25 లకు పెరిగింది. ఇప్పుడు అది ఏకంగా రూ. 50 లకు లడ్డూ ధర పెరిగింది.

# ఆ పాట నాకు చాలా స్పెషల్ అంటున్న ఆలియా..



ముఖేష్ బట్ నట వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పరచుకున్న నటి ఆలియా భట్. హిందీలోనే కాకుండా తెలుగులో కూడా ఆమెకు మంచి క్రేజ్ ఏర్పడింది. తెలుగులో రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్ చరణ్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రంతో ఆలియా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆమె చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ క్రేజ్ మాత్రం చాలా హై రేంజ్ లో ఉంది. వైవిధ్యమైన పాత్రలకు ప్రాధాన్యత ఇస్తూ.. హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలలో నటిస్తూ తనకంటూ ప్రత్యేకమైన ట్రెండు సృష్టిస్తుంది ఆలియా. తాజాగా ఆమె నటించిన 'జిగ్రా' చిత్రం ఈ వారం విడుదల కాబోతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్లో ఆలియా చాలా బిజీగా ఉంది. ఈ మూవీ పాన్ ఇండియా చిత్రం కావడంతో తెలుగులో కూడా ఈ చిత్రానికి సంబంధించిన డబ్ వర్షన్ విడుదల కాబోతోంది. ఈ చిత్రాని 'ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్' తెలుగులో విడుదల చేస్తోంది. అక్టోబర్ 11న భారీ రేంజ్ లో విడుదల కాబోతున్న ఈ మూవీ ప్రమోషన్ కోసం అలియా భట్ హైదరాబాద్ వచ్చింది. ఈ సందర్భంగా ఆమె చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో ఇప్పుడు వైరల్ గా మారాయి. గతంలో ఆమె నటించిన 'బ్రహ్మాస్త్ర' మూవీ కూడా తెలుగులో మాంచి కలెక్షన్స్ రాబట్టింది. హైదరాబాద్లో జరిగిన 'జిగ్రా' ప్రీ రిలీజ్ ఈవెంట్కు సమంత, రానా అతిథులుగా వచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలియా తన కూతురు గురించి కొన్ని ఆసక్తికర విషయాలు పరుచుకున్నారు. ఆర్ఆర్ఆర్ నుంచి ఆస్కార్ అవార్డు అందుకున్న 'నాటు నాటు..' పాట గురించి అలియా మాట్లాడింది. ఆ పాట అంటే తమ పాపకు ఎంతో ఇష్టమని పేర్కొన్న ఆలియా..ఆ పాట మా ఇంట్లో ఎప్పుడూ ప్లే చేస్తూ ఉంటాం అని అన్నారు. ఇక రాహకు పాటలు వినడమే కాదు, డ్యాన్స్ చేయడం కూడా ఇష్టమే అని పేర్కొన్న ఆలియా.. రాహ ఎంతో ఇష్టంగా డ్యాన్స్ చేసే 'నాటు నాటు..' పాట తనకు ఎంతో ప్రత్యేకం అని పేర్కొంది. ప్రస్తుతం ఆలియా సంజయ్ లీలా బన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'లవ్ అండ్ వార్' మూవీ లో నటిస్తోంది.

# విశ్వం నుంచి మాస్ ట్రీట్.. కావ్య హై గ్లామర్ డోస్

టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ విశ్వం. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా స్టార్ డైరెక్టర్ శ్రీను వైట్ల తెరకెక్కిస్తున్నారు. యంగ్ బ్యూటీ కావ్య థాపర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి గ్రాండ్ గా రూపొందిస్తున్నారు. విజయదశమి కానుకగా అక్టోబర్ 11వ తేదీన



ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాతో మంచి హిట్ అందుకుంటామని గోపీచంద్, శ్రీనువైట్ల.. చూస్తున్నారు. ఇప్పటికే విశ్వం నుంచి మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ అందుకుంది. ట్రైలర్ ఓ రేంజ్ లో అలరించింది. మేకర్స్ విడుదల చేసిన పాటలు.. కూడా ఆకట్టుకున్నాయి. మరికొద్ది గంటల్లో సినిమా రిలీజ్ అవుతుందన్న వేళ.. విశ్వం మేకర్స్ మాస్ ట్రీట్ ఇచ్చారు. గుంగురూ గుంగురూ.. అంటూ సాగుతున్న పాటను విడుదల చేశారు. పండుగ సీజన్ లో మాస్ సాంగ్ సందడి అంటూ ట్వీట్ చేశారు. అద్భుతమైన ఎనర్జిటిక్ ట్రాక్ గా గుంగురూ గుంగురూ పాట.. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మాస్ లవర్స్ ను ఆకట్టుకుంటోంది. గోపీచంద్, కావ్య థాపర్.. తమ డ్యాన్స్ తో అలరించారు. మాస్ బీట్ కు తన స్టెప్పులతో మెస్మరైజ్ చేశారు. కావ్య అయితే తన సూపర్ ఎక్స్ప్రెషన్స్ తో అట్రాక్ట్ చేశారు. తన అందాల చిందులతో మైమరపించారు. గోపీచంద్, కావ్య మధ్య కెమిస్ట్రీ హైలెట్ గా నిలిచిందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. అయితే విశ్వం మూవీకి మ్యూజిక్ డైరెక్టర్ గా చైతన్ భరద్వాజ్ వర్క్ చేస్తున్నారు. కానీ గుంగురూ గుంగురూ సాంగ్ ను మాత్రం స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశారు. ఆయన గాత్రం కూడా అందించారు. రోహిణి సోరట్ తన మాస్ వాయిస్ తో సందడి చేశారు. సురేష్ గంగుల అందించిన సాహిత్యం అదిరిపోయింది. స్క్రీన్ పై సాంగ్ వచ్చేటప్పుడు థియేటర్లు దద్దరిల్లడం గ్యారెంటీ అని, ఆడియన్స్ అంతా ఈలలు వేస్తారని నెటిజన్లు చెబుతున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. కేవీ గుహన్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. శ్రీను వైట్ల పలు బ్లాక్ బస్టర్స్ తో అనుబంధం ఉన్న గోపీ మోహన్ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ద్వారా.. విశ్వంపై మంచి అంచనాలు నెలకొన్నాయి. బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని అంతా భావిస్తున్నారు. మరి విశ్వం మూవీ.. ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో వేచి చూడాలి.

# విద్యలో అన్ని వర్గాలకి సమన్యాయం జరగాలి.

- ఆ లక్ష్యంతోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, అక్టోబర్ 11(వార్తాప్రభ):** తెలంగాణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు" మంజూరు చేసింది. అందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన భూమి పూజ, జ్యోతి





ప్రజ్వలన, బహిరంగ సభలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అందరికీ ఒకే చోట అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు నిర్మించడాం చాలా గర్వంగా ఉందని, మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఈ పాఠశాలలు నాలుగు నుండి పన్నెండవ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన అందించడంతో పాటు ఒక్కో లైబ్రరీలో ఐదు వేల పుస్తకాలు, అరవై కంప్యూటర్లు, తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు మరియు ప్రత్యేకంగా స్పోర్ట్స్ గ్రౌండ్ ను కూడా ఏర్పాటు చేస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు చర్యలు, తెలంగాణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు వేల పాఠశాలలను మూసివేసిందని, పేదలకు విద్యను దూరం చేయాలన్న కుట్రతో బిఆర్ఎస్ సర్కార్ పనిచేసిందని అన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు.



**కూకట్ పల్లి,అక్టోబర్11 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లోని శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్,సప్తగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,పటేల్ కుంట పార్క్,నవభారత్ వెల్ఫేర్ అసోసియేషన్,మాధవరం నగర్ కాలనీ ఏ బ్లాక్, మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ వెంకటేశ్వర్ నగర్, వెంకటేశ్వర నగర్35 బ్లాక్, రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, రిక్షా పుల్లర్స్ కాలనీ, ప్రగతి నగర్ లలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ కార్యక్రమంలో స్థానిక మహిళలు స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మాధవరం రోజా దేవి రంగారావు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడి పాడి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# భక్తుల మనోరథాన్ని అధిరోహించిన దేవదేవుడు

- వేడుకగా రథోత్సవం
- భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు



**తిరుమల, అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన శుక్రవారం ఉదయం 7 గంటలకు ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీథులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైనది. "రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే" అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి.



తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పనతో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీథులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో – స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్స్వామి, టీటీడీ ఈవో శ్రీ జె శ్యామల రావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి



**కోరుట్ల, అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రముఖ వ్యాపారవేత్త, పరిశ్రమల అధినేత, దివంగత రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జగిత్యాల జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో దివంగత నేత రతన్ టాటా కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రతన్ టాటా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలు కలిగిన వ్యక్తి రతన్ టాటా అని తెలిపారు. ఆయన వ్యాపార, పరిశ్రమలలో వచ్చే లాభాలను ప్రజా అవసరాలకు అందించే వారిని అన్నారు. ఆయన వివిధ స్వచ్ఛంద సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు అందించారన్నారు. ప్రతి వంద రూపాయల్లో 65 రూపాయలు వివిధ సంక్షేమాల కోసం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన ప్రజా సేవ కోసమే తపించేవాడని ప్రజలకు కావలసిన విద్య ,వైద్యం, గ్రామ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చే వారన్నారు. అలాంటి మహా మనిషికి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి , డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, గురు మంతుల నారాయణ, సామల వేణుగోపాల్, ఎడ్ల ప్రభాకర్, దామ శ్రావణ్, జాగిలం శంకర్, సామల దశరథం తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు..



**కూకట్ పల్లి,అక్టోబర్11 (వార్తాప్రభ):** దసరా పండుగ పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా దసరా శుభాకాంక్షలు తెలిపారు.. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చుతూ వారి వ్యాపార కార్యకలాపాల్లో. ఉద్యోగాల్లో ముందుకు వెళ్లాలని.. విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ యువత ఉద్యోగ ఉపాధి వ్యాపారాలలో అభివృద్ధి సాధించాలని అందరికీ విజయం చేకూర్చాలని..ఆ అమ్మవారు ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరారు.

# నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు-మద్దిరెడ్డి యుగేందర్ రెడ్డి



**కూకట్ పల్లి,అక్టోబర్ 11(వార్తాప్రభ):** విజయాలను అందించే విజయదశమిగా కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దిరెడ్డి యుగేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ దుర్గ మాత ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ పాడిపంటలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, విద్య ఉద్యోగాలలో ముందుకు రాణించాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు.

-సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.

**జగిత్యాల అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి):** రతన్ టాటా మరణం మన భారత దేశానికి తీరని లోటు అని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో సంతాప సభ జరిపి ఆయన ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు రతన్ టాటా పెట్టింది పేరని,విద్య,వైద్యం,పారిశుధ్యం,జంతు సంక్షేమం వంటి రంగాల్లో వారి దాతృత్వం మరువలేనిదన్నారు. అందులో ముఖ్యమైనది కరోనా కష్టకాలంలో దేశంలో కరోనా నుంచి ప్రజలు కొలుకోవడానికి రూ.15 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వంకు అందించారని,సమాజాభివృద్ధి దిశగా చేసిన ఆ మహనీయుని జీవన ప్రయాణం ...భవిష్యత్ తరాలకు కూడా స్ఫూర్తిని అందిస్తునే ఉంటుందని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,నాయకులు వి.సి.హన్మంత్ రెడ్డి,సింగం గంగాధర్,భాస్కర్,ఎం.డి.యాకూబ్,దేవేందర్ రావు,పబ్బా శివానందం,రాజ్ మోహన్,సతీష్ రాజ్,మానాల కిషన్,సత్యనారాయణ,పురుషోత్తమ రావ్,కన్నపూర్ సుధాకర్,పుప్పాల నర్సింగా రావు,బొబ్బటి కరుణ,విజయ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

# దుర్గా దేవి ని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**వేములవాడ, అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామంలో నవ దుర్గా సేవాసమితి,శ్రీ దుర్గా యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు,అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు..గతంలో అమ్మవారిని దర్శించుకున్నానని నేడు అమ్మవారి ఆశీస్సులతో ప్రజల దీవెనలతో రాష్ట్ర ప్రభుత్వ విప్ హోదాలో దర్శించుకున్నారని పేర్కొన్నారు..రాష్ట్ర ప్రభుత్వం దసరా బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు..దసరా పండగను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు.. ప్రజలకు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు...

# బూడిదగడ్డ బస్తి లో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే వినోద్...

**బెల్లంపల్లి అక్టోబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం 21వ వార్డు ఇంచార్జ్ ఎలుక ఆకాష్ ఆహ్వానం మేరకుబెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తి ట్యాంక్ ఏరియాలోని దుర్గామాత ను దర్శించుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. దసరా పండగ సందర్బంగా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మునిమంద స్వరూపరమేష్, కౌన్సిలర్లు గోసిక.రమేష్,రాజనాలకమలరమేష్,రమేష్, దుర్గామాత కమిటీ సభ్యులు బడికల.లచ్చన్న,నాగుల రామచంద్ర,మాధరబోయిన. మల్లేష్,మాధరబోయిన .గోపాల్,దుర్గం.రామన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్ళీ 'దారి'ద్య్రం..?

- మైలవరం నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి దయనీయం
- గోతులమయంగా మారిన ప్రధాన రహదారులు
- పల్లె రోడ్లు మరీ దారుణం
- గుంతల మధ్యలో రోడ్లు వెతుక్కోవాల్సిందే
- ప్రయాణమంటేనే విసిగిపోతున్న వాహనదారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు




**లెక్కలేనన్ని గోతులు..రోడ్డు మార్జిన్ల కోతలు..కొద్దిపాటి వర్షం పడితేనే చెరువులను తలపించే రహదారులు. ఇలా ఒకట్రెండు కాదు మైలవరం నియోజకవర్గంలో దాదాపు 100 నుంచి 200 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ రహదారులు గోతులమయమై ప్రయాణి కులకు నరకం చూపిస్తున్నాయి.పల్లె రోడ్లు మరీ దారుణం.గుంతల మధ్యలో రోడ్లు వెతుక్కోవాల్సిందే.ప్రయాణమం టేనే వాహనదారులు విసిగిపోతున్నారు. అయినా ప్రజాప్రతినిధులు గానీ,అధికా రులు కానీ పట్టించుకోవడంలేదని, ఎన్నాళ్ళీ 'దారి'ద్య్రం అంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.**




**జి.కొండూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంత రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలు నరకం చూస్తున్నారు.ప్రధానంగా ఆర్అండ్‌బీ రోడ్లు శిథిలమవ్వడంతో ప్రయాణికులు పడరానిపాట్లు పడుతున్నారు.రహదా రులు ధ్వంసమై గోతులమయం కావడం తో చినుకుపడితే చెరువులను తలపిస్తు న్నాయి.రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతున్నా రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించలేదనీ,రహదారులలో పెద్దపెద్ద గుంతలు ఏర్పడినా కనీసం ఆ గుంతలలో మట్టి కూడా పోయడంలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.ముఖ్యంగా విజయవాడ డివిజన్ పరిధిలోని జి.కొండూరు మండలంలో కెజివై (కందులపాడు-గంగినేని- ఎర్రుపాలెం) ఆర్ అండ్ బి రహదారి, కొండపల్లి శాంతి నగర్ నుంచి కవులూరు వరకు అలాగే మైలవరం ఆర్ అండ్ బి డివిజన్ పరిధిలో విజయవాడ విస్సన్నపేట ఆర్ అండ్ బి రహదారి (కందులపాడు అడ్డరోడ్డు నుంచి వెల్లటూరు వం-కు), మైలవరం మండలం గణపవరం నుంచి వెల్వడం అడ్డరోడ్డు వరకు,ఇలా రెడ్డిగూడెం,ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలాల్లో ఆర్అండ్‌బీ రోడ్లు గోతులమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్ల మీదుగా ప్రయాణం సాగించాలంటే వారు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రహదారులు ఏళ్ల తరబడి శిథిలావస్థలో ఉన్నప్పటికీ పాలకులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గజానికో గుంత....!** కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కు నియోజకవర్గంలో రోడ్లన్నీ దెబ్బతి న్నాయి. అడుకో గుంత..గజానికో గొయ్యిలా రోడ్ల పరిస్థితి మారింది. వాహనదారులు ఈ గుంతలలో రోడ్డును వెతుక్కోవాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధ్వంసమైన రహదారుల అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# నా భర్తను బతికించండి

- తలపై ఇటుక పడడంతో బలంగా గాయపడ్డ సాయిబాబా
- సౌదీలో చావు బతుకుల మధ్య పోరాడుతున్న సాయిబాబా
- ఇండియాకు రప్పించి వైద్యం చేయించాలని వేడుకుంటున్న తేజశ్రీ
- సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లు ఇండియా రప్పించేందుకు కృషి చేయాలి




**రావులపాలెం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** బతుకుదెరువు కోసం కుటుంబ సభ్యులను వదిలేసి సౌదీ వెళ్ళిన ఓ వ్యక్తి చావు బతుకుల మధ్య పోరాడుతున్నాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం గ్రామానికి చెందిన సానబోయిన సాయిబాబా (27) రెండు సంవత్సరాల క్రితం సౌదీ వెళ్ళాడు. అక్కడ హెల్పర్ పనికి కుదిరాడు. ఇటీవల దురదృష్టవశాత్తు తలపై బలమైన ఇటుక పడడంతో గాయాల పాలయ్యాడు. దీంతో మెదడులోని నరాలు దెబ్బతినడంతో డాక్టర్లు రెండు ఆపరేషన్లు చేయాలని సూచించారు. అందుకు 15 లక్షల రూపాయల వం-కు ఖర్చు అవుతుందని తెలిపారు. తన భర్తను బతికించుకునేందుకు ఆపరేషన్ల కోసం 15 లక్షల రూపాయలు ఖర్చు చేసే స్తోమత తనకు లేదని సాయిబాబా భార్య తేజశ్రీ కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. తమకు యశ్విత అనే 4 సంవత్సరాల పాప కూడా ఉందని కుటుంబానికి పెద్ద దిక్కు అయిన తన భర్తను బతికించాలని వేడుకుంటోంది.అలాగే తన భర్తను సౌదీ నుంచి ఇండియాకి రప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతోంది. ఇందుకోసం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు కృషి చేయాలని వేడుకుంటోంది.

**కాంటాక్ట్ నంబర్స్...9505143269, 9866040151..**

**Saudi...00966-572414890**

# ప్రపంచ బాలికల దినోత్సవ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులకు పండ్లు పంపిణీ



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ పాఠశాల చిన్నారులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బొల్లెద్దు భాగ్యరాజు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థి దశ నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, చదువుతో పాటు క్రీడల్లో, శాస్త్ర సాంకేతిక రంగ విభాగల్లో ఉత్తమ ప్రతిభ కనపరుస్తూ దేశానికి సేవాలు అందించాలని, బాపులపాడు మండలంలోని పేద క్రీడాకారులను ప్రోత్సహించడం, ఆపత్కాలంలో తమ వంతు సహాయ సహకారాలు అందించడం మా ఆర్గనైజేషన్ ముఖ్యదేయమని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రతిభ పురస్కారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి స్కూల్ కార్యకర్తలు, యు ఎఫ్ ఓ సభ్యులు, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు హక్కులు సాధన కోసం చలో ఢిల్లీ..

- అమరావతి పెండింగ్ సమస్యలు పరిష్కరించుకోవడమే లక్ష్యం
- 16న రాష్ట్ర సమాచార శాఖ మంత్రితో ప్రత్యేక భేటీ



**విశాఖపట్నం,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** జాతీయ స్థాయిలో త్వరలో ఢిల్లీలో జరగనున్న జర్నలిస్ట్ ల ప్రత్యేక సమావేశానికి నగరానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొనడం జరుగుతుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు నగర అధ్యక్షులు పి నారాయణ్ లు తెలిపారు. శుక్రవారం ఇక్కడ అక్కయ్యపాలెం వద్ద ఒక ప్రైవేటు హోటల్లో శుక్రవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ కార్యవర్గాలు ప్రత్యేకంగా సమావేశం అయ్యాయి.. ఈ సందర్భంగా నవంబర్ లో ఢిల్లీ వేదిక గా ఢిల్లీ జర్నలిస్ట్ యూనియన్( డి జే యూ )ఆధ్వర్యంలో ఆయా రాష్ట్రాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వాటి పరిష్కారాలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేకంగా ఆ సమావేశం లో చర్చించడం జరుగుతుందన్నారు. డి జే యు అధ్యక్షులు ఎస్. కె.పాండే అధ్యక్షతన జరిగే ఈ సమావేశం లో పలు రాష్ట్రాల జర్నలిస్ట్ ల సంఘాల ప్రతినిధిలు పాల్గొంటారన్నారు.అలాగే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్ ల సమస్యలపై ఈ నెల 16న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తో విజయవాడ లో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు వీరు చెప్పారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ రాష్ట్ర కార్య వర్గం, జిల్లాల సంఘాల ప్రతినిధులు సమావేశం లో పాల్గొని మంత్రి దృష్టికి పెండింగ్ సమస్యలను తీసుకువెళ్తామన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, అక్రిడేషన్లు సరళీకరణ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు, ప్రమాద బీమా పాలసీ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, అన్ని కమిటీ ల్లో జర్నలిస్ట్ సంఘాలు కు ప్రాతినిధ్యము వంటి పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరుతామన్నారు. దసరా పర్వదినం సందర్బంగా కార్యవర్గాల సభ్యులు కు గంట్ల శ్రీను బాబు, నారాయణ చేతులు మీదుగా మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నగర కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు,మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్, కార్యదర్శి కె. శ్రీనివాస్ రావు, కార్యవర్గాల సభ్యులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ లో అంబరానంటిన బతుకమ్మ సంబరాలు

- పాల్గొన్న కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, అక్టోబరు 11 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీలో మహిళా సంఘం అధ్యక్షురాలు రజిత రెడ్డి సారథ్యంలో ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హఫీస్ పేట్, మాదాపూర్ కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్ మరియు కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ బతుకమ్మ సంబరాలలో చివరి రోజు సద్దుల బతుకమ్మ సంబరాలను కాలనీలోని మహిళలందరూ కాలనీ మహిళా సంఘం అధ్యక్షురాలు రజిత రెడ్డి సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ అన్నింటి కంటే చాలా విభిన్నంగా ఉంటుందనీ, ఎనిమిది రోజులతో పోలిస్తే తొమ్మిదో రోజు పేర్చే బతుకమ్మ చాలా పెద్దదిగా ఉంటుందన్నారు. ఇదే రోజు దుర్గాష్టమి పండుగ జరుపుకుంటారనీ, ఈ ఏడాది అష్టమి, నవమి ఒకే రోజు వచ్చాయి. సద్దుల బతుకమ్మ రోజు ఎన్ని రకాల పూలు దొరికితే అన్ని రకాల పూలు అమర్చుకుంటూ ఎత్తైన బతుకమ్మ తయారు చేస్తారన్నారు. అలాగే పెద్ద బతుకమ్మతో పాటు చిన్న బతుకమ్మ కూడా పెట్టుకుంటారనీ, పసుపుతో గౌరీ దేవిని చేసి పూజిస్తారనీ,. అమ్మవారిని పూజించిన తర్వాత పసుపు తీసుకుని మహిళలు ఒకరికొకరు రాసుకుంటారన్నారు. తొమ్మిది రకాల నైవేద్యాలు గౌరీదేవికి సమర్పిస్తారు. అనంతరం ఆడవాళ్ళు తలల మీద బతుకమ్మలు పెట్టుకుని కాలనీ చౌరస్తాలో ఉంచి వాటి చుట్టూ చేరి ఆడిపాడతారు. చీకటి పడే వం-కు అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు అన్నారు. అనంతరం పోయి రావే అంటూ వెంట తీసుకొచ్చిన బతుకమ్మను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేస్తారు. తర్వాత వెంట తెచ్చుకున్న లడ్డూ నైవేద్యాలను ఒకరికొకరు ఆనందంగా పంచు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగండ్ల పులిపాటి శ్రీనివాస్, రాగం దయాకర్ యాదవ్, అమర్, ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, లాల్ రెడ్డి, అంజిరెడ్డి, సత్యమ్మ, జయా రెడ్డి, రాధా రాణి రెడ్డి, పుష్ప రెడ్డి, వెంకన్న,గంగమ్మ, సౌజన్య, లక్ష్మి, కావ్య రెడ్డి, ఐశ్వర్య, కృష్ణవేణి, యాదమ్మ, కమలమ్మ, నీలమ్మ, లక్ష్మమ్మ, యువజన నాయకులు రాజు, లవన్ చారి, అశోక్, సాయి చరణ్ పైల్వాన్, బొంగు సైదులు యాదవ్, నరేందర్ గౌడ్, అంజలి భాయ్, కావేరి, కస్తూరి, కాలనీ అసోసియేషన్ సభ్యులు మహిళా సంఘం నాయకులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టభద్రులకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

- డివిజన్ ఇన్చార్జిల సమావేశంలో వనమాడి కొండబాబు



**కాకినాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** త్వరలో జరగనున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు శుక్రవారం జగన్నాధపురం తన క్యాంపు కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాలా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీచేసే కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో నెగ్గించేందుకు కూటమి శ్రేణులు కృషి చేయాలని, కూటమి శ్రేణులు, ప్రతి ఒక్కరు పట్టభద్రులు ఓటరు నమోదు కార్యక్రమాని బాధ్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు,తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, ఎస్.కె. రహీమ్,ఒమ్మి బాలాజీ, పంతాది రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసుర వర్ధినిగా దర్శనమిచ్చిన బాలత్రిపుర సుందరి



**కోడూరు, అక్టోబరు 11 (వార్తాప్రభ) :** శ్రీదేవి శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం వారం లింగారెడ్డి పాలెం గ్రామంలో వేయించేసి ఉన్న శ్రీ గోకర్ణేశ్వర స్వామి సమేత బాల త్రిపుర సుందరి అమ్మవారు మహిషాసుర వర్దినిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలు భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఇళ్లు లేని పేదలందరికీ ఐదేళ్లలో శాశ్వత గృహాలు

(మొదటి పేజీ తరువాయి)

బకాయిలను రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. కేంద్రం మంచి ఉద్దేశంతో భూ హక్కుల చట్టాన్ని తేవాలని ఆలోచన చేస్తే ఆ చట్టంలో అన్ని తమకు నచ్చేలా నిబంధనలను మార్చుకుని దోపిడీకి రాచమార్గంవేస్తే, వారి దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేయడం జరిగిందన్నారు. విద్య అంటే భవనాలు నిర్మించడం, రంగులు దిద్దడమే కాదని, విద్యార్థులకు చక్కని చదువు, జ్ఞానం, విజ్ఞానం అందజేయాలనే లక్ష్యంతో 16,700 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ దీపావళి నుండి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెపుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రకటనలు జారీలో ఇష్టానుసారంగా ప్రవర్తించడమే కాకుండా తమకు నచ్చిన పేపర్లకు పెద్ద ఎత్తున జారీచేస్తూ, నచ్చని పేపర్లు వాటంతటా అవే విత్ డ్రా అయ్యే పరిస్థితులు కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయంలో రూ.200/-లు పత్రిక కొనుగోలుకు ఇస్తూ అనధికారికంగా పలానా పత్రికనే కొనుగోలు చేయాలని నిర్దేశించినట్లు సమాచారం ఉందని, దానిపై విచారణ జరుగుతోందన్నారు. సంబంధిత జీవోను కూడా రద్దు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎం.డి. కె.రాజబాబు, సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్ తదితరులతో పాటు పలువురు అధికారులు, అనధికారులు మంత్రి పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

# త్వరలో అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతుంది : ఎసిఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్

(మొదటి పేజీ తరువాయి)

బాల ప్రణయ్ ప్రగడ, ప్రణీత్ సోమానికి విన్నర్ కప్ అందించారు. ఈసందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ఒకవైపు దసరా మహోత్సవాలు మరోవైపు ఈ బ్యాడ్మింటన్ సంబరాలు జరగటం ఆనందంగా వుందన్నారు. రాష్ట్రంలో నైపుణ్యం గల క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున కృషి జరుగుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో హైదరాబాద్ లో తొమ్మిది స్టేడియాలు నిర్మించి క్రీడాభివృద్ధి చేశారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం క్రీడాంధ్ర ప్రదేశ్ గా మారనుందన్నారు. 2027లో రాష్ట్రానికి నేషనల్ గేమ్స్ రానున్నాయన్నారు. త్వరలో అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతుందని తెలిపారు. ఇక ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ తరుపున అన్ని క్రీడాలను ప్రొత్సాహించాలనే ఉద్దేశ్యంతో వున్నామని స్పష్టం చేశారు. ఇండియా క్రికెట్ టీమ్ లో బాగా రాణించిన నితీష్ రెడ్డిని అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో టాలెంట్ తో వున్న క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విజయవాడ, విజయనగరం, అనంతపురం ప్రాంతాల్లో మెన్స్ కి, గుంటూరులో లేడీస్ క్రికెట్ అకాడమిలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంగళగిరి క్రికెట్ స్టేడియంలో అన్ని క్రీడలకి సంబంధించి త్వరలో స్పోర్ట్స్ సెంటర్ నిర్మించబోతున్నట్లు ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ అంకం చౌదరి, శాప్ బ్యాడ్మింటన్ కోచ్ కె.భాస్కర్, టిడిపి నాయకులు మాదిగాని గురునాథం, నరసింహ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాళికా దేవి అలంకరణలో శ్రీ పార్వతి అమ్మవారు..

● 9వ రోజుకు చేరుకున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు..
● ఆలయాలకు పోటెత్తిన భక్తులు.. రేపటితో ముగియనున్న దసరా వేడుకలు..








శ్రీ రాజరాజేశ్వరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు.. నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీ మహిషసురమర్ధిని దేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు.. చిన ఎరుకపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నక్కల కాలువ గట్టు పై వేంచేసి ఉన్న శ్రీ నాగ దుర్గా దేవి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మహిషాసుర మదిని దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి రాజమండ్రికి చెందిన భక్తులు నాగుల్ మీరా కుటుంబ సభ్యులు సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జయగురుదత్త శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద జ్ఞాన బోధ సభా ట్రస్టు, చినఎరుకపాడు గ్రామము నందు వేంచేసివున్నా శ్రీ అష్టలక్ష్మి దేవాలయము నందు అమ్మవారు మహిషాసురమర్ధినీ దేవిగా దర్శనమిస్తున్నారు. మరియు సహస్ర నామము, అష్టోత్తర, స్వర్ణపుష్పార్చన జరుగుచున్నవని.. భక్తులు అమ్మ వారినీ దర్శించుకొని తీర్ధ ప్రసాదములు స్వీకరించి అమ్మ వారి కృపాకు పాత్రలు కాగలరనీ నిర్వాహుకులు కోరారు.

**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** శుక్రవారం మధ్యాహ్నం గుడివాడ –గౌరీశంకరపురం నందు వేంచేసి యున్న శ్రీ గౌరీశంకర్ స్వామి దేవస్థానం నందు దసరా మహోత్సవాలు సందర్భంగా చండీ హోమ కార్యక్రమము మరియు పూర్ణా హుతి కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి నటరాజన్ షణ్ముగం తెలియజేశారు. ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవాలయంలో శ్రీ మహిషాసుర మర్దిని దేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు.. జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక శ్రీ రాజ్యలక్ష్మి శరన్నవరాత్రి దసరా సందర్భంగా అమ్మవారు శ్రీ ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చుచున్నారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన ఉపాలయం అయిన శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి ఈ రోజు అలంకరణ శ్రీ ధైర్యలక్ష్మి దేవిగా, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో.. శ్రీ కాళికాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు అలాగే ఏడో వార్డు కొత్తపేటలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో..







గుడివాడ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో....... శ్రీ కాళికాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

# ప్రజల భాగస్వామ్యంతోనే సమస్యల పరిష్కారం సాధ్యం - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అంచనాలు రూపొందించాలనీ.. గుడివాడ అభివృద్ధికి అతి త్వరలో నిధులు వస్తున్నాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో టిడ్కో కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతున్నామన్నారు. స్థానిక ఏలూరు రోడ్డు ప్రజావేదిక కార్యాలయంలో పురపాలక సంఘ అధికారులతో ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్, శానిటేషన్.. ఇతర ప్రజా సమ–స్యలపై.. అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.. ప్రధానంగా పట్టణంలో చిన్న చిన్న సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో.. అవి పెద్ద సమస్యలుగా మారి ప్రజలను కష్టపెడుతున్నాయని.. ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని అధికారులకు.. ఎమ్మెల్యే సూచించారు. జల్ జీవన్ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయాలని ఎమ్మెల్యే రాము అధికారులను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతోనే పూర్తిస్థాయిలో సమస్యల పరిష్కారానికి సాధ్యమవుతుందని.. టిడ్కో కాలనీలో సమస్యల పరిష్కారానికి.. 221 బ్లాక్‌ల నివాసితులతో అసోసియేషన్ ఫామ్ చేయాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాస్, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చేవూరు జగన్మోహన్రావు, పెద్దు శ్రీకాంత్, పురపాలక సంఘ డి.ఈలు సతీష్ చంద్ర, వరప్రసాద్ ఏ.ఈలు ప్రభాకర్, తేజస్విని, జ్వాల దీప్తి, పబ్లిక్ హెల్త్ డి.ఈ పాండురంగారావు, డ్రాఫ్ట్ మేన్ లీలా ప్రసాద్, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని విస్తరింప చేయడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

● బిజేపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు..

**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** పట్టణానికి సంబంధించి 19వ వార్డు నుంచి బోనం గోపిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు భారతీయ జనతా పార్టీలో చేరారు. శుక్రవారం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ నాయకత్వంలో కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తికొండ శ్రీ రాజబాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా గుత్తికొండ శ్రీ రాజబాబు మాట్లాడుతూ మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా వారు స్వతహాగా ఎదగడానికి అనేక పథకాల ద్వారా ఎటువంటి హామీ లేకుండా రుణాలు ఇప్పించి వారిని ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు గుడివాడలో భారతీయ జనతా పార్టీలో మహిళలు చేరడం హర్షణీయమన్నారు. ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీకి అవతరించిందని దేశంలో 15 రాష్ట్రాలకు పైగా అధికారంలో ఉందని మరో ఐదు రాష్ట్రాలలో మిత్రపక్షలతో కలిపి అధికారంలో ఉందని భారతీయ జనతా పార్టీ సభ్యత్వలకు ప్రతి కార్యకర్త సహకరించి పార్టీని విస్తరింప చేయడంలో అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దొండపాటి శివాజీ, మాకాని జనార్ధన్, త్రినాధ్ మరియు చిన్నతో పాటు కొత్తగా పార్టీలో చేరిన మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గుడివాడ ఫ్రూట్స్ యూత్ ఆధ్వర్యంలో.. శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల అన్న సమారాధన

● అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన సీనియర్ టిడిపి నేత పిన్నమనేని బాబ్జి, పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు బలరాం లు..



**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** గుడివాడ ఫ్రూట్స్ యూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం రైతు బజార్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఉత్సవ పందిరిలోని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన సీనియర్ టిడిపి నేత పిన్నమనేని బాబ్జి, పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం లు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి.. భక్తులకు ఆహారాన్ని వడ్డించారు. ఫ్రూట్స్ యూత్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పిన్నమనేని బాబ్జి పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సంఘ అధ్యక్షుడు బలరాం ఆకాంక్షించారు. అన్న సమారాధన లో 2వేల మంది భక్తులు పాల్గొన్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నైనాల చిన్న, ఏల్చూరి ఫణి కుమార్, ప్రకాష్, గుర్రాల సింహాచలం, పిడుగు శ్రీను, టిడిపి నాయకులు పైడిముక్కల వంశీ, పంచకర్ల మహేష్, నిమ్మగడ్డ సత్యసాయి, జనసేన పార్టీ నాయకులు పెద్ది కిషోర్, సందు పవన్, పందిళ్ళ మల్లి, ఫ్రూట్స్ యూత్ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అడ్డు లేకున్నా..అడ్డంగా నరికేస్తున్నారు

● రహదారుల పక్కన వృక్షాలకు రక్షణ కరవు..! ● ఆర్ అండ్ బి స్థలంలోని తుమ్మ చెట్లను విచక్షణ రహితంగా నరికేస్తున్న వైనం ● చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు
●వాల్టా యాక్ట్ ను తుంగలో తొక్కుతున్న కలప అక్రమార్కులు



'వృక్షో రక్షతి రక్షితః' అని అన్నారు.అయితే కొంత మంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం వృక్షాలను అడ్డగోలుగా నరికివేయడమే కాకుండా ఆ కలపను కోత మిషన్ల కు, ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకుంటూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు.

**జి.కొండూరు,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి. కొండూరు మండల పరిధిలోని హెచ్. ముత్యాలంపాడు గ్రామ సమీపంలో కె జి వై రహదారి ఆర్ అండ్ బి స్థలంలో ఏళ్ల తరబడి పెరుగుతున్న తుమ్మ చెట్లు ను ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు విచక్షణ రహితంగా నరికి వేస్తున్నారు.ఎవరైనా ప్రశ్నిస్తే విద్యుత్ శాఖ అధికారులు నరకమన్నారని చెప్పడం శోచనీయం.రహదారి పక్కన నీడనిచ్చే చెట్లను నరకాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రయాణికులు వాపోతు న్నారు.ఒకవేళ కరెంట్ తీగలకు అడ్డువస్తే అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగిస్తే సరిపోతుందని ఇలా చెట్టును మొదటికాంట నరుకుతారా? అని ప్రశ్నిస్తున్నారు.

**రెచ్చిపోతున్న కలప దొంగలు..... నిద్రావస్థలో అధికారులు:** జి.కొండూరు మండలంలోని కె జి వై రహదారి మరియు విజయవాడ – విస్సన్నపేట ఆర్ అండ్ బి రహదారి పక్కన ఉన్న తుమ్మ చెట్లు,నిద్ర గన్నేరు చెట్లు ను కలప అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ రంపపు మిషన్ తో కట్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు.అదేమని అడిగితే కరెంటు వైర్లకు అడ్డు వస్తున్నాయనీ, విద్యుత్ శాఖ అధికారులు నరకమంటు న్నారని చెట్లను నరుకుతున్న వారు చెబుతున్నారు.ఇలా కలప దొంగలు రెచ్చిపోతుంటే ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి కలప దొంగల భరతం పట్టాలని పలువురు కోరుతున్నారు.

# గుడివాడకు పూర్వ వైభవం తెచ్చేందుకు.. వెనిగండ్ల కృషి అభినందనీయం : ఎమ్మెల్సీ శ్రీకాంత్

**గుడివాడ,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గుడివాడ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకు కావాల్సిన సంపూర్ణ సహకారాన్ని సీఎం చంద్రబాబు ,నారా లోకేష్ అందిస్తారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. విద్యావంతుడు, సేవా తత్పరుడైన వెనిగండ్ల రామును అఖండ మెజార్టీతో గెలిపించిన గుడివాడ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. స్థానికంగా జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్సీ శ్రీకాంత్.. ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలతో ఎమ్మెల్సీ శ్రీకాంత్ కొద్దిసేపు ముచ్చటించారు. గుడివాడ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేయగా.. కూటమి ప్రభుత్వంలో గుడివాడకు ప్రత్యేక స్థానం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ అన్నారు. అనంతరం శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎంత ప్రాముఖ్యత కలిగిన గుడివాడలో పర్యటించడం సంతోషంగా ఉందని.. గుడివాడకు పూర్వ వైభవం తెచ్చేందుకు ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, పెద్దు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో ఈ నెల 16 నుంచి కొత్త మద్యం పాలసీ అమలు

**అమరావతి,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** ఏపీలో ఈ నెల 16 నుంచి కొత్త మద్యం పాలసీ అమలు కానుండగా మద్యం దుకా ణాల లైసెన్సుల కోసం దరఖా స్తుల స్వీకరణ కొనసాగు తోంది. దరఖాస్తుకు నేడే ఆఖరి గడువు. ఇక గురు వా రం రాత్రి 8 గంటల వరకు 65,629 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. ఇందులో నిన్న ఒక్కరోజే రికార్డుస్థాయిలో 7,920 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కాగా, ఒక్కో దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ రూపంలో రూ.2లక్షల దరఖాస్తు ఫీజు ఉంది. దీంతో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఏకంగా రూ.1,312.58 కోట్ల ఆదాయం వచ్చి చేరింది. దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం తుది గడువు కావటంతో 20 వేలకు పైగా దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. మొత్తం దరఖాస్తుల సంఖ్య 80 వేలు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

**ఆ దుకాణాలకు ఒక్కటే దరఖాస్తు..** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలో 80, 81 దుకాణాలకు ఒక్కో దరఖాస్తులే వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. దీంతోపాటు అమరాపురంలోని 84వ దుకాణానికి కూడా ఒకటే టెండర్ వచ్చింది. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలోని 8, 9 నంబర్ల దుకాణాలకు కేవలం ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేశారు. అదేవిధంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఏకంగా నాలుగు (175, 182, 183, 187) దుకా ణాలకు ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేశారు. వైఎస్సార్ జిల్లా పెండ్లిమర్రిలో 26, 28 నంబరు దుకాణాలది ఇదే పరిస్థితి. అటు అనంతపురం జిల్లా పామిడిలోని 66, పల్నాడు జిల్లా వెల్దుర్తిలోని 98వ నంబరు దుకాణాలకు ఒక్కో దరఖాస్తు మాత్రమే వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప





**తిరుమల,అక్టోబరు 11 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్లు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. కాగా బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన ఆదివారం ఉదయం 6 నుండి 9 గంటల వరకు స్వామిపుష్కరిణిలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ధ్వజావరోహణం జరుగనుంది.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలరావు ఆదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188